


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11    సంచిక : 287    పేజీలు : 12    సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)    ప్రచురణ : కాకినాడ    సోమవారం 23 జూన్ 2025    వెల : 5/-రూ॥

VOLUME : 11  ISSUE :287    PAGES : 12    EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )    PUBLISHED : KAKINADA    MON 23 JUNE 2025    PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# కూటమి ప్రభుత్వం మరోసారి
# రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది

- ఏపీ ప్రభుత్వం మరో రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతోందని జగన్ ఆరోపణ
- జూన్ 24న ఏపీఎండీసీ ద్వారా బాండ్ల జారీకి ప్రయత్నాలు చేస్తోందని వెల్లడి
- రాష్ట్ర సంచిత నిధిని ప్రైవేటు వ్యక్తులకు అనుమతిస్తున్నారని విమర్శ
- ఏపీఎండీసీ భవిష్యత్ రాబడులు, ఖనిజ సంపద తాకట్టు పెడుతున్నారన్న జగన్
- హైకోర్టులో కేసు విచారణలో ఉండగా బాండ్ల జారీ అనుచితమని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరోసారి భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) ద్వారా జూన్ 24న నిబంధనలకు విరుద్ధంగా, మునుపెన్నడూ లేని విధంగా నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్సీడీ) రూపంలో బాండ్ల జారీకి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తుతూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు.

రాష్ట్ర శాసనసభ ఆమోదం లేకుండా రాష్ట్ర ఖజానా నుంచి నిధుల ఉపసంహరణకు వీలు కల్పిస్తూ, ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంచిత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ది స్టేట్)ని అందుబాటులోకి తెస్తున్నారని జగన్ ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర సంచిత నిధిని హామీగా చూపి ఏపీఎండీసీ రుణాలు సేకరించడానికి అనుమతించడం ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఏపీఎండీసీకి భవిష్యత్తులో వచ్చే ఆదాయం మొత్తంపైనా బాండ్ హోల్డర్లకు ప్రత్యేక హక్కు కల్పించారని, దీనికి అదనంగా సుమారు రూ.1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఖనిజ సంపదను కూడా ఎన్సీడీ బాండ్ హోల్డర్లకు తాకట్టు పెడుతున్నారని జగన్ ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, దీనిని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం ప్రతివాదులందరికీ కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు కూడా జారీ చేసిందని జగన్ గుర్తు చేశారు. విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పుడు, ప్రభుత్వం ఏపీఎండీసీని బాండ్ల జారీకి అనుమతించడం ఎంతమాత్రం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. "రాష్ట్ర భవిష్యత్తును, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం వ్యవహరించడం తీవ్ర విచారకరం" అంటూ వైసీపీ అధినేత జగన్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.



## సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు

- తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు
- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు
- రాజధాని మహిళలపై సజ్జల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణ
- ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టిన తాడేపల్లి పోలీసులు

పెన్ పవర్ డెస్క్:వైసీపీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. రాజధాని ప్రాంత మహిళలపై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు ఫైల్ అయింది.సజ్జల రామకృష్ణారెడ్డి రాజధాని అమరావతికి చెందిన మహిళల గురించి కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని కంభంపాటి శిరీష తన ఫిర్యాదులో స్పష్టంగా పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆమె ఆరోపించారు. శిరీష అందించిన ఫిర్యాదును స్వీకరించిన తాడేపల్లి పోలీసులు, ప్రాథమిక విచారణ అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డిపై సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని పోలీసు వర్గాలు వెల్లడించాయి.

## ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు

- ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు కాల్
- బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీ వస్తుండగా ఘటన
- విమానాన్ని రియాద్‌కు మళ్లించిన అధికారులు
- ప్రయాణికులందరూ సురక్షితం, పూర్తయిన తనిఖీలు
- జూన్ 21న జరిగిన ఘటనను ధృవీకరించిన ఎయిర్ ఇండియా
- ఇటీవల పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు, అంతరాయాలు



పెన్ పవర్ డెస్క్:ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇంగ్లాండ్‌లోని బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం AI114కు బాంబు బెదిరింపు రావడంతో

వివరాలు 2లో..

## విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు

- రెట్రో ప్రీరిలీజ్ ఈవెంట్ లో వ్యాఖ్యలపై ఫిర్యాదు
- గిరిజనులను కించపరిచేలా మాట్లాడారని సంఘాల ఫైర్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన రాయదుర్గం పోలీసులు



పెన్ పవర్ డెస్క్:టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ తాజాగా మరో వివాదంలో చిక్కుకున్నారు. ఇటీవల నిర్వహించిన 'రెట్రో' ప్రీరిలీజ్ వేడుకల్లో ఆయన చేసిన వ్యాఖ్యలపై గిరిజన సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా యి. విజయ్ దేవరకొండ వ్యాఖ్యలు ఆదివాసీలను అవమానించేలా ఉన్నాయని మండిపడుతున్నాయి. దీనిపై ఆదివాసులు,

వివరాలు 2లో..

## ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడి

- 37 గంటలు ఏకధాటి ప్రయాణించిన 2 బాంబర్లు
- గాల్లోనే పలుమార్లు ఇంధనం నింపుకుని పయనం
- ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ లక్ష్యంగా దాడులు
- ఫోర్డో అణుకేంద్రం పూర్తిగా నాశనం చేశామన్న ట్రంప్



పెన్ పవర్ డెస్క్:ఇరాన్ లోని మూడు కీలక అణ్వాయుధ కేంద్రాలపై అమెరికా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ దాడులను నేరుగా అమెరికా భూభాగం నుంచే చేశా మని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## అమెరికా భీకర దాడులు...
### ఇరాన్ అధ్యక్షుడితో మాట్లాడిన ప్రధాని మోదీ

- ఇరాన్ అణుస్థావరాలపై అమెరికా దాడులు
- పశ్చిమాసియాలో పెరిగిపోతున్న ఉద్రిక్తతలు
- చర్చలు, దౌత్య మార్గాల్లో శాంతిని పునరుద్ధరించాలన్న ప్రధాని మోదీ



పెన్ పవర్ డెస్క్:ఇరాన్ పై అమెరికా భీకర దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు పెరిగిపోతుం డడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించి, దౌత్యపరమైన చర్యల ద్వారా

వివరాలు 2లో..

## జగన్ వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకం

- జగన్ కాన్వాయ్ లో ప్రమాదం
- జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి
- ప్రశ్నల వర్షం కురిపించిన షర్మిల
- కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న స్పృహ లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి అంటూ ఫైర్



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధ్యక్షుడు జగన్ వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకం అంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల పేర్కొన్నారు. ఒళ్ళు గగుర్పొడిచేలా ఉంది ఈ ఘటన అంటూ సోషల్ మీడియాలో స్పందించారు. ఈ మేరకు జగన్ పై

వివరాలు 2లో..

## శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద



పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోం ది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్ ఇప్పటికే నిండుకుండలా మారింది.

వివరాలు 2లో..

## సినిమాల్లో అది సాధ్యపడకపోవచ్చు
## ఇష్టమైన పాత్రపై పవన్ కల్యాణ్

- తన రియల్ లైఫ్ క్యారెక్టర్ తో సినిమా... పవన్ కల్యాణ్ ఏమన్నారంటే...!
- పూర్తిగా నచ్చిన పాత్ర ఇంకా చేయలేదన్న పవన్
- నిజ జీవితంలా తెరపై కనిపించాలనుంది కానీ సాధ్యం కాదన్న డిప్యూటీ సీఎం
- నాన్న వల్లే రాజకీయాలపై ఆసక్తి కలిగిందన్న పవన్
- అనుకోకుండా సినిమాల్లోకి వచ్చినా.. సమాజంపైనే దృష్టి ఉండేదన్న జనసేనాని
- 'దంగల్' లాంటి చిత్రాలు బాలీవుడ్‌లో రావడం లేదని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్: సినిమాల్లో తాను ఇప్పటివరకూ పోషించిన పాత్రల్లో ఇష్టమైన క్యారెక్టర్ గురించి ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర విషయం చెప్పారు. "ఇప్పటివరకూ పోషించిన పాత్రల్లో పూర్తి స్థాయిలో నా మనసుకు చేరువైంది ఏదీ లేదు. ప్రతి పాత్రలో కొన్ని లక్షణాలు మాత్రమే నచ్చాయి. నిజ జీవితంలో ఎలా ఉంటానో అదే విధంగా వెండితెరపైనా కనిపించాలని ఉంది. కానీ అది సినిమాల్లో సాధ్యపడ కపోవచ్చు. ప్రేక్షకులు ఆ సినిమాను ఆదరించకపోవచ్చు" అని ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు.నటన నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడంపైనా పవన్ మాట్లాడారు. తన తండ్రి వల్లే రాజకీయాలపై అవగాహన వచ్చిందని చెప్పారు. "సినిమాల్లోకి అడుగుపెట్టాలని, నటుడిగా మారాలని ఎప్పుడూ అనుకోలేదు. మాదొక మధ్య తరగతి

వివరాలు 2లో..

## కారుపై జగన్.. అదే కారు చక్రాల కింద నలిగి మరణించిన సింగయ్య..

- జగన్ రెంటపాళ్ల పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి
- జగన్ ప్రయాణించిన కారు కిందే సింగయ్య నలిగిపోయినట్టు వీడియో ఆధారం
- సీసీ ఫుటేజ్, ప్రత్యక్ష సాక్షుల ద్వారా పోలీసుల కీలక ఆధారాల సేకరణ
- సోషల్ మీడియాలో వీడియో వైరల్.. జగన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కార్యకర్త మృతిపై జగన్ సంతాపం తెలపకపోవడంపై తీవ్ర విమర్శలు



పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రెంటపాళ్ల పర్యట న సందర్భంగా మృతి చెందిన సింగయ్యకు సంబంధించి సంచల న వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. సింగయ్య తొలుత జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొని మృతి చెందాడని భావించారు. అయితే, జగన్ కారే స్వయంగా సింగయ్య మెడపై నుంచి వెళ్లిన వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. సింగయ్యను ఢీకొట్టింది

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# యుద్ధం ఆగుతుందా?

ఇరాన్ - ఇజ్రాయిల్ మధ్య వార్ కొనసాగుతుంది. పదిరోజుల యుద్ధం విషాదాన్ని మిగిల్చింది. వందల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో గాయపడ్డారు. ఇక భారీగా రెండు దేశాల ఆస్తినష్టం జరిగింది. అయినా ఇరాన్ వెనకడుగు వేయడం లేదు. ఇజ్రాయిల్ తగ్గడం లేదు. దీనికి తోడు యుద్ధంలో ఇప్పుడు అమెరికా ప్రవేశించడంతో యుద్ధానికి ఫుల్ స్టాప్ పడుతుందా? లేక మరింత తీవ్రమవుతుందా? అన్నది తేలకుండా ఉంది. జెనీవాలో యుద్ధ విరమణకు సంబంధించిన చర్చలు ప్రారంభమయినా దాడులు మాత్రం వేటికవే కొనసాగిస్తూ ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నాయి. తాజాగా ఇరాన్ - ఇజ్రాయిల్ యుద్ధంలోకి అమెరికా తన యుద్ధ విమానాలను పంపింది.

**ట్రంప్ ప్రకటనతో...**

ఇరాన్ లోని అణుస్థావరాలపై దాడులు చేశామని, వాటిని ధ్వంసం చేసిన అనంతరం తిరిగి సేఫ్ గా తమ దేశానికి విమానాలు వచ్చాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎక్స్ లో ప్రకటించారు. ప్రపంచంలో ఏ దేశంలో ఉన్న మిలటరీకి ఇలాంటిది సాధ్యపడదని తనకు తాను ప్రశంసించుకున్నారు. అమెరికా సైనికులకు అభినందనలు తెలిపారు. ఇరాన్ దిగి రావాల్సిందేనని, అణ్వాయుధాల పరీక్షలకు, ప్రయోగానికి తాము వ్యతిరేకమని అందుకే ఇజ్రాయిల్ కు అండగా నిలిచామని అమెరికా చెబుతుంది. ఇరు దేశాలు యుద్ధానికి స్వస్తి చెప్పి పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పాలని ట్రంప్ కోరినప్పటికీ అమెరికా కూడా తోడవ్వడంతో ఇరాన్ ఎలాంటి ప్రతి చర్యలకు దిగుతుందన్నది చూడాల్సి ఉంది.

**అత్యంత శక్తిమంతమైన...**

అమెరికా యుద్ధ విమానాలు ఇరాన్ లోని మూడు అణు కేంద్రాలపై దాడులు నిర్వహించి వాటిని ధ్వంసం చేశాయని అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.ట్రంప్ ఇరాన్ కు పది రోజులు సమయం ఇచ్చి రెండు రోజుల్లోనే యుద్ధానికి దిగాడని మీడియా తెలిపింది. ట్రంప్ తొలి నుంచి ఇజ్రాయిల్ అనుకూల వైఖరిని వ్యవహరిస్తుండటంతో అయితే అమెరికాయే దాడులకు దిగడంతో ఆ సస్పెన్స్ కు తెరపడింది. అమెరికా ఇరాన్ అణు స్థావరాలపై %దీ% -2 బాంబర్లను ప్రయోగించినట్లు తెలిసింది. ఇవి అత్యంత శక్తిమంతవి కావడంతో బంకర్లు, సొరంగాల్లోకి కూడా చొచ్చుకెళతాయి. ఇప్పటి వరకూ ఇజ్రాయిల్ దాడుల్లో 430 మంది ఇరాన్ ప్రజలు మరణించారు. యుద్ధం కొనసాగుతుందా? ఆగుతుందా? అన్నది సస్పెన్స్ గానే ఉంది.

# ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడి

- మొదటి పేజీ తరువాయి

వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై అమెరికా బాంబర్లు విజయవంతంగా దాడులు చేశాయని ఆయన తెలిపారు. మిస్సోరి నుంచి శనివారం రెండు బి-2 స్పిరిట్ స్టెల్త్ బాంబర్లు గాల్లోకి లేచాయి. అవి ఏకధాటిగా 37 గంటల పాటు ప్రయాణించి ఆదివారం తెల్లవారుజామున ఇరాన్ లోని కీలక అణు స్థావరాలపై బాంబులు జారవిడిచి వెనక్కి మళ్లాయి. ఈ దాడుల కోసం బాంబర్లలో పలుమార్లు గాల్లోనే ఇంధనం నింపామని అమెరికా వెల్లడించింది.

ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలైన ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లపై ఈ దాడులు జరిగినట్లు ట్రంప్ తెలిపారు. అత్యంత పటిష్టమైన భద్రత కలిగిన భూగర్భ అణు కేంద్రంగా పేరున్న ఫోర్డో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఆపరేషన్ అద్భుతమైన విజయమని కొనియాడారు. ఈ దాడుల్లో బంకర్ బస్టర్ బాంబులు, టోమాహాక్ క్షిపణులను ఉపయోగించినట్లు తెలిసింది. ఫోర్డోపై ఆరు బంకర్ బస్టర్ బాంబులు, ఇతర అణుకేంద్రాలపై సుమారు 30 టోమాహాక్ క్షిపణులు ప్రయోగించినట్లు ట్రంప్ పేర్కొన్నారు.

ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఘర్షణల నేపథ్యంలో అమెరికా ఈ ప్రత్యక్ష సైనిక చర్యకు దిగింది. శనివారం నాడే అమెరికా బి-2 బాంబర్లను పసిఫిక్ ద్వీపమైన గ్వామ్‌కు తరలించింది. ఈ బాంబర్లు ఫోర్డో వంటి లోతైన భూగర్భ లక్ష్యాలను ఛేదించగల జీబీయూ-57 మ్యాసివ్ ఆర్డినెన్స్ పెనెట్రేటర్ బాంబులను మోసుకెళ్లగలవు. "శత్రువుల వైమానిక దాడుల" వల్ల ఫోర్డోలోని కొంత భాగం దెబ్బతిన్నట్లు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ తస్నిమ్ ఒక అధికారిని ఉటంకిస్తూ పేర్కొంది.

# అమెరికా భీకర దాడులు...

- మొదటి పేజీ తరువాయి

శాంతిని పునరుద్ధరించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు నేడు ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పంచుకున్నారు. "ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ పెజెష్కియాన్‌తో మాట్లాడాను. ప్రస్తుత పరిస్థితిపై మేమిద్దరం వివరంగా చర్చించుకున్నాం. ఇటీవల పెరిగిన ఉద్రిక్తతల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాను. తక్షణమే ఉద్రిక్తతలు తగ్గించాలని, చర్చలు, దౌత్యం ద్వారా ముందుకు సాగాలని తెలిపాను. ప్రస్తుత పరిస్థితుల్లో అదే మెరుగైన మార్గమని తెలిపారు. ప్రాంతీయ శాంతి, భద్రత, స్థిరత్వం త్వరగా పునరుద్ధరించాలని స్పష్టం చేశాను" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

కాగా, అనూహ్య రీతిలో అమెరికా ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలపై బాంబు దాడులు చేయడం గమనార్హం. ఈ దాడులు ప్రపంచవ్యాప్తంగా

తీవ్ర ప్రతిస్పందనలకు దారితీశాయి. ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్‌లలోని తమ అణు కేంద్రాలపై అమెరికా జరిపిన దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఇది "క్రూరమైన సైనిక దాడి" అని, అంతర్జాతీయ చట్టాలను, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను స్థూలంగా ఉల్లంఘించడమేనని అభివర్ణించింది. ఈ దాడుల నేపథ్యంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ)ను ఇరాన్ కోరింది.

# శ్రీశైలం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద

- మొదటి పేజీ తరువాయి

ఈ సీజన్ లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది. శ్రీశైలం డ్యామ్ నెమ్మదిగా నిండుకుంటోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు.అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడంలేదని తెలిపారు. డ్యామ్ పూర్తిస్థాయి

నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు.

# సినిమాల్లో అది సాధ్యపడకపోవచ్చు

- మొదటి పేజీ తరువాయి

కుటుంబం. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగి. కమ్యూనిస్టు భావాలను పాటించేవారు. ఆయన వల్లే మా కుటుంబ సభ్యులకు రాజకీయాలపై అవగాహన వచ్చింది. నేను అనుకోకుండా సినిమాల్లోకి అడుగుపెట్టినప్పటికీ సమాజంపైనే నా దృష్టి ఉండేది. ఆ ఆలోచనతోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టా" అని పవన్ తెలిపారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేస్తూ ఒకానొక సమయంలో బాలీవుడ్‌లో మంచి సినిమాలు వచ్చేవి. 'దంగల్' లాంటి చిత్రాలు ఇప్పుడు రావడం లేదు.. ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా వారు కథలు అందించలేకపోతున్నారు అని పవన్ పేర్కొన్నారు.సినిమాల విషయానికి వస్తే.. పవన్ కల్యాణ్ ప్రస్తుతం హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్ సింగ్', సుజీత్ డైరెక్షన్‌లో 'ఓజీ' చేస్తున్నారు. ఈ రెండూ చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఆయన హీరోగా నటించిన 'హరి హర వీరమల్లు' రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. క్రిష్, జ్యోతికృష్ణ రూపొందించారు. జులై 24న సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం భావిస్తోంది.

# ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర కలకలం రేగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాన్ని సౌదీ అరేబియా రాజధాని రియాద్‌కు మళ్లించారు. ఈ ఘటన జూన్ 21న (శుక్రవారం) చోటుచేసుకోగా, ఆదివారం ఎయిర్ ఇండియా ప్రతినిధి ఈ విషయాన్ని ఏఎన్ఐ వార్తా సంస్థకు ధృవీకరించారు.

షెడ్యూల్ ప్రకారం బర్మింగ్‌హామ్ నుంచి ఢిల్లీకి ప్రయాణిస్తున్న AI114 విమానానికి మార్గమధ్యంలో బాంబు బెదిరింపు అందినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా విమానాన్ని తక్షణమే రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఆయన పేర్కొన్నారు. అక్కడ విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందని, అనంతరం ప్రోటోకాల్ ప్రకారం క్షుణ్ణంగా భద్రతా తనిఖీలు పూర్తి చేశామని వివరించారు. ఈ ఘటనతో ప్రయాణికులు, సిబ్బంది సురక్షితంగా ఉన్నారని తెలియడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఇటీవలి కాలంలో విమానయాన రంగంలో పలు అంతరాయాలు చోటుచేసుకుంటున్నాయి. శుక్రవారం నాడు ఇండిగోకు చెందిన ఓ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయాణాన్ని రద్దు చేసినట్లు ఏఎన్ఐ వర్గాలు ఆదివారం తెలిపాయి. విమానం టేకాఫ్ కోసం సిద్ధమవుతుండగా సమస్యను గుర్తించి, ప్రయాణికులను సురక్షితంగా దించేశారు.అంతేకాకుండా, శనివారం ఢిల్లీ నుంచి పాట్నా వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం వాతావరణం అనుకూలించకపోవడంతో వారణాసికి మళ్లించబడింది. అయితే, ఆ తర్వాత అది సురక్షితంగా పాట్నా చేరుకుందని అధికారులు తెలిపారు. మరోవైపు, శుక్రవారం గౌహతి నుంచి చెన్నై వెళుతున్న 168 మంది ప్రయాణికులతో కూడిన ఇండిగో విమానం ఇంధనం కొరత కారణంగా బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. తొలుత చెన్నైలో ల్యాండింగ్ కోసం ప్రయత్నించినప్పటికీ, పరిస్థితి అనుకూలించకపోవడంతో పైలట్ 'మేడే' కాల్ చేసి, విమానాన్ని బెంగళూరుకు మళ్లించినట్లు సమాచారం.

# విజయ్ దేవరకొండపై అట్రాసిటీ కేసు

- మొదటి పేజీ తరువాయి

గిరిజన సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు చేయడంతో పాటు చాలాచోట్ల ఆ సంఘాల ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద విజయ్ దేవరకొండపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హీరో వ్యాఖ్యలపై విచారణ జరుపుతున్నట్లు వారు వివరించారు.తమిళ హీరో సూర్య నటించిన 'రెట్రో' మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్ర దాడిని ఖండిస్తూ కొన్ని కామెంట్స్ చేశారు. 'పాకిస్తాన్ మీద ఇండియా ఎటాక్ చేయాల్సిన పనే లేదని.. అక్కడి ప్రజలకు విరక్తి వచ్చి వాళ్ల ప్రభుత్వం వాళ్లే మీద ఎటాక్ చేస్తారన్నారు. కరెంట్, నీళ్లు లేకుండా ఆ దేశంలో పరిస్థితులు ఇదే విధంగా కంటిన్యూ అయితే..500 ఏళ్ల క్రితం ట్రైబల్స్ కొట్టుకున్నట్లు బుద్ధి లేకుండా, పని లేకుండా కొట్లాడుతారన్నారు. మనమంతా సమష్టిగా కలిసి ఉండాలి' అని అన్నారు. విజయ్ దేవరకొండ ఆదివాసులను అవమానించేలా మాట్లాడారని ట్రైబల్స్ లాయర్స్ అసోసియేషన్ బాపూనగర్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ చౌహాన్ కిషన్ సహా గిరిజన సంఘాలు తప్పుబట్టాయి.

# జగన్ వాహనం కింద పడి సింగయ్య నలిగిపోయిన దృశ్యాలు భయానకం

- మొదటి పేజీ తరువాయి

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కారు కింద ఒక వ్యక్తి పడ్డారన్న సోయి లేకుండా కాన్వాయ్ కొనసాగడం ఏంటి ? 100 మందికి పర్మిషన్ ఇస్తే వేల మంది ముందు సైడ్ బోర్డు మీద నిలబడి జగన్ చేతులూపడం ఏంటి? అంటూ మండిపడ్డారు.

"ప్రజల ప్రాణాలు తీసే హక్కు మీకు ఎవరిచ్చారు ? బెట్టింగ్ లో ఓడిపోయి సూసైడ్ చేసుకున్న వ్యక్తి విగ్రహ ఆవిష్కరణకు ఇద్దరిని బలి ఇస్తారా ? ఇదేం రాజకీయం ? ఇదెక్కడి రాక్షస ఆనందం ? మీ ఉనికి కోసం జనాలను టైర్ల కింద తొక్కుకుంటూ పోతారా ? ప్రజల ప్రాణాల మీద శవ రాజకీయాలు చేస్తారా ? కార్ సైడ్ బోర్డ్ మీద నిలబడి ఒక నాయకుడిగా కాన్వాయ్ మూవ్ చేయించడం సబబేనా ? ఇది పూర్తిగా జగన్ గారి బాధ్యత రాహిత్యానికి అద్దం పడుతుంది.బలప్రదర్శన చేసి సింగయ్య మృతికి కారణమైన జగన్, 100 మందికి అనుమతి ఇచ్చి వేల మందితో వచ్చినా దగ్గరుండి మరి చోద్యం చూసిన కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలి. పర్మిషన్ కి విరుద్ధంగా జన సమీకరణ జరుగుతుంటే పోలీసులు ఎలా సహకరించారు? ఎందుకు ప్రేక్షక పాత్ర

వహించారు? ఎందుకు ఇంటలిజెన్స్ వ్యవస్థను నిద్ర పుచ్చారు?ప్రజా సమస్యలపై పోరాడితే ఆంక్షలన్నీ కాంగ్రెస్ పార్టీకేనా? కాంగ్రెస్ చేసే ఉద్యమాలకు, ధర్నాలకు హౌజ్ అరెస్ట్ లు చేస్తారు. దీక్షలను భగ్నం చేస్తారు. ర్యాలీలను తొక్కిపెట్టి మా గొంతు నొక్కుతారు. వైసీపీ చేసిన బలప్రదర్శనలకు, హత్యలకు జగన్ ఏం సమాధానం ఇస్తారు ? చంద్రబాబు, పవన్ కల్యాణ్ ల కూటమి ప్రభుత్వం దీనికి ఏం సమాధానం చెబుతుంది? దీనిపై ఏం చర్యలు తీసుకుంటున్నారు?" అంటూ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు జగన్ కాన్వాయ్ వీడియో కూడా పంచుకున్నారు.

# కారుపై జగన్.. అదే కారు చక్రాల కింద నలిగి మరణించిన సింగయ్య..

- మొదటి పేజీ తరువాయి

సాక్షాత్తూ జగన్ ప్రయాణించిన వాహనమేనని వార్తలు రావడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఘటన జరిగిన ప్రదేశంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో పోలీసులకు కీలకమైన వీడియో ఆధారం లభించింది. జగన్ ప్రయాణిస్తున్న కారు చక్రాల కింద ఓ వ్యక్తి పడి నలిగిపోతున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీడియోలో జగన్ కారు పైనుంచి పార్టీ కార్యకర్తలకు అభివాదం చేస్తుండగా, అదే సమయంలో ఓ కార్యకర్త (సింగయ్య) కారు టైర్ల కింద పడి నలిగిపోవడం స్పష్టంగా రికార్డయింది. మరో వీడియోలో, కారు కింద వృద్ధుడు పడినట్టు స్థానికులు కేకలు వేస్తున్నా, వాహనాన్ని ఆపకుండా ముందుకు పోనిచ్చినట్టు కనిపించింది. ఈ వీడియో బయటకు రావడంతో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సింగయ్య మృతికి కారణమైన వారిపై, ముఖ్యంగా జగన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇంతటి దారుణ ఘటన జరిగినా, తన కాన్వాయ్ కారణంగా సొంత పార్టీ కార్యకర్త మరణిస్తే కనీసం సంతాపం కూడా వ్యక్తం చేయకపోవడంపై జగన్ తీరును పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జగన్ వాహనం కిందపడి వ్యక్తి మృతి... ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఏమన్నారంటే...!

- జగన్ కాన్వాయ్ కిందపడి వ్యక్తి మృతి
- రాజకీయ ర్యాలీలో వ్యక్తి మృతి చెందడంపై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆవేదన
- నేతల కార్యక్రమాలు విషాదాలకు దారితీయకూడదని వ్యాఖ్య
- ప్రమాద ఘటనలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం దారుణమని విమర్శ
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు విజ్ఞప్తి



రాజకీయ నాయకుల ర్యాలీలలో ఎవరి ప్రాణాలకు హాని కలిగే పరిస్థితి రాకూడదని నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అభిప్రాయపడ్డారు. ఇటీవల జగన్ కాన్వాయ్ వాహనం కిందపడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాజకీయాలు ఎన్నటికీ ప్రాణాలను బలిగొనకూడదని పేర్కొన్నారు. ర్యాలీలు, రోడ్‌షోలు ప్రజలలో ఆశను, భరోసాను నింపేవిగా ఉండాలి తప్ప, విషాదాలకు కేంద్రాలుగా మారకూడదని శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. ప్రజా జీవితంలో భద్రత, గౌరవం, మానవత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వీటి విషయంలో రాజీ పడకూడదని ఆయన సూచించారు. ఏ నాయకుడి ప్రచార కార్యక్రమమైనా ప్రజల ప్రాణాల కంటే గొప్పది కాదని స్పష్టం చేశారు.

ఇలాంటి విషాద ఘటనలు జరిగినప్పుడు ఎటువంటి బాధ్యత తీసుకోకుండా, వాటిని కేవలం సాధారణ సంఘటనలుగా పరిగణించడం అత్యంత దుర్మార్గమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు విమర్శించారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టే ఇలాంటి రాజకీయాలకు ఇప్పటికైనా స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. ఈ దురదృష్టకర ఘటనపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు తక్షణమే విచారణ జరిపి, నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకృష్ణదేవరాయలు డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన ఘటనలపై స్వతంత్ర విచారణ జరిపించాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన కాన్వాయ్ వాహనాలపైనా, కార్యక్రమ నిర్వాహకులపైనా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల భద్రతకు పెద్దపీట వేయాలని ఆయన సూచించారు. ఈ మేరకు జగన్ వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన వీడియోను కూడా పంచుకున్నారు.



## అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆదాయం 2 లక్షల 51 వేలు

**అమలాపురం పెన్ పవర్ బ్యూరో ఇంచార్జ్ జూన్ 22 :** సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు బహుళ ద్వాదశి సందర్భంగా స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. విష్వక్సేన పూజ, పుణ్యహవచనం, పాణిగ్రహణం, మాంగళ్య ధారణ, వైభవంగా భక్తుల గోవింద నామాలు మధ్య కళ్యాణం జరిగింది ,కార్యక్రమంలో ఆచార్య,అర్చక సిబ్బంది, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి ప్రసాద విక్రయములు, ప్రత్యేక దర్శనములు, వివిధ సేవల ద్వారా రూ.1,28,592/- లు అన్నదాన ట్రస్ట్ విరాళముల ద్వారా రూ.1,23,025/-లు వెరశి మొత్తం రూ.2,51,617/- లు ఆదాయం వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు



## వైభవంగా సోమేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**కె గంగవరం పెన్ పవర్ జూన్ 22:** కె గంగవరం మండలం యండగండి గ్రామం లోని శ్రీ రాజరాజేశ్వరి సమేత సోమేశ్వర స్వామి వారి ఆలయంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా



జరిగింది. భజ భజంత్రీలు, మేళ తాళాల మధ్య ఆలయ ప్రాంగణం అనుభూతితో నిండిపోయింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కొత్తలంక నాగేశ్వరరావు స్వామి వారికీ, అమ్మవారికీ పట్టు వస్త్రాలు సమర్పించి, సంప్రదాయ బద్ధంగా కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్నితిలకించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు.

# పెన్ పవర్ సంస్థకు నూతన ఇన్చార్జిల నియామకం

### రాజమండ్రిలో ఉభయగోదావరి జిల్లాల పాత్రికేయుల సమావేశం

### పలు అంశాలపై ఎడిటర్ ఆనంద్ సమీక్ష

**కాకినాడ, జూన్ 22 (పెన్ పవర్):** పెన్ పవర్ జాతీయ దినపత్రిక నూతన దిశగా అడుగులు వేస్తోంది. ఉభయగోదావరి జిల్లాల పాత్రికేయులతో రాజమండ్రిలో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోబడ్డాయి. ఈ సమావేశాన్ని ఆర్ అండ్ బి అతిథిగృహం గౌతమి విహార్‌లో పెన్ పవర్ ఎడిటర్ గంట్యాడ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రిక భవిష్యత్ దిశ, కవర్ చేయాల్సిన ప్రధాన అంశాలు, బలమైన మండల స్థాయి వార్తా నెట్‌వర్క్ పై ఎడిటర్ ఆనంద్ పాత్రికేయులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో నూతన బాధ్యతల కేటాయింపు జరిగింది. పెన్ పవర్ పత్రికకు సంబంధించి: స్టేట్ బ్యూరో ఇన్చార్జిగా అల్లం శెట్టి శ్రీనివాస్,అల్లూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా డి. రత్నం,కాకినాడ జిల్లా స్టాపర్‌గా దడాల ఏడుకొండలు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్యూరో ఇన్చార్జిగా నాగ శ్రీనివాస్, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి స్టాపర్‌గా జి. ప్రసాద్ లను నూతనంగా నియమిస్తూ ఎడిటర్ ఆనంద్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పత్రికా రంగం ఓ గొప్ప బాధ్యత. ప్రతి పాత్రికేయుడు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. నిరంతరం ప్రజల అండగా నిలవాలి" అన్నారు. అలాగే ప్రతి మండల కేంద్రం నుంచి ప్రత్యేక కథనాలు అందించాలని సూచించారు. మున్ముందు పెన్ పవర్ మరింత ప్రజల దగ్గరికి చేరేలా పనిచేస్తుందన్నారు. ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది. పాల్గొన్న పాత్రికేయులు కొత్త బాధ్యతలపై ఆనందం వ్యక్తం చేశారు.







## గండి పోచమ్మ తల్లి ఆలయం వద్దకు పోటెత్తిన భక్తులు..

### రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు...





**దేవీపట్నం,పెన్ పవర్,జూన్22:** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాతృశ్రీ గండి పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. ఒకవైపు ప్రశాంతమైన గోదావరి ప్రవాహం,మరోవైపు ఎత్తైన కొండలు, పచ్చని పంట పొలాల మధ్య నెలకొన్న ఈ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా,భక్తులు తమ మొక్కుబడుల



నైవేద్యాలను సమర్పించారు. అమ్మవారి అలంకరణకు భక్తులు చీరలు,జాకెట్లు,గాజులు,పసుపు,కుంకుమ,పుష్పాలు తీసుకురావడంతో ఆలయం సాంప్రదాయ శోభను సంతరించుకుంది. ఆదివారం కావడంతో జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు సుదూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చారు. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో ఆలయ సిబ్బంది ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యవంతంగా దర్శనం కల్పించారు. గోదావరి నదిలో ప్రవాహం పెరిగిన నేపథ్యంలో భక్తులు స్నానాలు చేయకుండా అప్రమత్తం చర్యలుగా నది ప్రవాహ ప్రాంతాల్లో కంచెలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా భక్తులకు స్నానాలు చేయటానికి పైపుల ద్వారా నీటి సరఫరా ఏర్పాటు చేశామని ఆలయ అధికారులు తెలిపారు. అమ్మవారి దర్శనం, నైవేద్య సమర్పణ, పూజా కార్యక్రమాలు భక్తులను భక్తిశ్రద్ధలలో ముంచెత్తగా, ఆలయ పరిసరాలు సంపూర్ణ భక్తిమయ వాతావరణంలో కరిగిపోయాయి.



## రామచంద్రపురంలో జై ఆంధ్ర రాష్ట్ర సలహాదారుగా ప్రసన్నకుమార్ బాధ్యతల స్వీకరణ

**కె గంగవరం పెన్ పవర్ జూన్ 22:** జై ఆంధ్ర రాష్ట్ర సలహాదారుల సభ్యులుగా సలాది ప్రసన్న కుమార్ శనివారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి హెచ్ సుమిత్రానం దన్ మీడియాతో మాట్లాడుతూ,సలాది ప్రసన్నకుమార్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా,సైబర్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా పని చేస్తూ జై ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా సేవలంది స్తున్నారని తెలిపారు. సమాచార హక్కు చట్టం (2005) పై అవగాహన కల్పించేం దుకు రామచంద్రపురంలో పలు సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా రామచంద్రపురం ఇన్‌ఛార్జిగా ముంగి రమేష్ బాబు మరియు రాఘవేంద్రని నియమించారు. అధికారుల పనితీరు పర్యవేక్షిం చడంలోనూ నిరంతరం చురుకుగా ఉన్నారని వెల్లడించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రక్తదానం, ప్లాస్టిక్ వినియోగం పై అవగాహన, నేత్రదానం, అవయవదానం మరియు పాఠశాల విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించే కార్యక్రమాల్లో సలాది ప్రసన్నకుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారని డాక్టర్ సుమిత్రానందన్ తెలిపారు.

## జిల్లాస్థాయిలో చేతక్ మెరిట్ స్కాలర్ షిప్

### బంజారా భజరంగీ భేరి సంఘం





**టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 22 :**
ఏలూరు జిల్లా స్థాయిలో చేతక్ మెరిట్ స్కాలర్ షిప్ ను పదవ తరగతి, ఇంటర్మీడియట్ తరగతుల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన నామవరం, కృష్ణాపురం, నూజివీడు గ్రామాలకు చెందిన విద్యార్థులు భూక్యా హర్షిక, మూడు ప్రవీణ్ నాయక్, భూక్యా ఘర్మ నాయక్, బాణావతు రాజ రాజేశ్వరి లకు బంజారా భజరంగీ భేరి సంఘం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చే ఆయుధం విద్య మాత్రమేననీ, విజ్ఞానవంతులు సమాజ గతిని మార్చి ప్రగతికి బాటలు వేస్తారని అన్నారు. ఎంత పేదరికం కష్టాలను అనుభవించినా ఉన్నత విద్యను సాధించాలని అన్నారు.జిల్లానాయకులు జరభల కృష్ణ నాయక్ మాట్లాడుతూ బడుగుబలహీనబంజారావర్గాలవిద్యార్థులకు విద్యలో పోటీతత్వాన్ని పెంపోందించుటకు బంజారా భజరంగీ భేరి సంఘం తరపున చేతక్ మెరిట్ స్కాలర్ షిప్ ను ప్రతి ఏడాది ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలను కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు సన్మానము చేసి, విద్యార్థులకు నగదు ప్రోత్సాహన్ని ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా వేణు గోపాల్, మూడు శ్రీనివాస్ నాయక్, ఇస్లావత్ ప్రేమ్ చంద్ ,హనుమంతుప్రసంగించారు.భూక్యా రాజా నాయక్, జరభల చందా నాయక్, విజయ్, కుమార్, బాణావత్ వేణు, జరబల రమేష్. ధరావత్ శంకర్. తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సనాతన ధర్మం పరిరక్షణే ధ్యేయంగా

# ప్రతి ఒక్కరూ భగవద్గీత పటించాలి





**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 22:**
భారతీయ సనాతన ధర్మం పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ భగవద్గీత పటించాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. స్థానిక మోహన్ కృష్ణ రెసిడెన్సిలో భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక, అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, ఆధ్వర్యంలో ఆదివారం భగవద్గీత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా భగవద్గీత పంపిణీ చేశారు. ముందుగా భగవద్గీత పుస్తకం నాగేంద్ర చౌదరి ఎమ్మెల్యే నెహ్రూ కి అందజేసి ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు. అనంతరం నెహ్రూ చేతుల మీదుగా పలువురు హిందువులకు భగవద్గీత పుస్తకాలు అందజేశారు. నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాల చిత్రాలను ఎమ్మెల్యే నెహ్రూ తిలకించారు. నాగేంద్ర చౌదరి చేసే సేవా కార్యక్రమాలు గో సంరక్షణ కార్యక్రమం గురించి తెలుసుకొని అభినందించారు. నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ సనాతన ధర్మ, పరిరక్షణకు, ధర్మ రక్షణ కొరకు, హిందువుల్లో చైతన్యం తేవడం కోసం చేసే కార్యక్రమం అన్నారు. మనకి మతం లేదు, అంతా ఒకటే హిందూ మతం, అంటూ ప్రజలకు తెలియజేస్తూ అందరిని ధర్మ మార్గంలో నడవాలని సూచిస్తూ గోసంరక్షణ కార్యక్రమం ద్వారా గోవులను రక్షిస్తానని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భరత్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, డైరెక్టర్ బొదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, ముచ్చుపల్లి వీర్రాజు, కురుమల శ్రీను, రెడ్డి సాయి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## యువత పోరు ధర్నా

# విజయవంతం చేయండి

### ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ పిలుపు

**అల్లవరం, పెన్ పవర్, జూన్ 22**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రేపు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టబోయే యువత పోరుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని యువత మరియు నిరుద్యోగులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల



కోసం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి ఇంతవరకు డీఎస్సీ తప్ప, మిగిలిన పోస్టులకు నోటిఫికేషన్లు విడుదల చేయలేదని, లేనిపక్షంలో ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు ఈ హామీ అమలు చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తుందని వెంటనే అర్హులైన అందరి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందజేయాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయిమెంట్ జోన్ ఏర్పాటు చేస్తామని చెప్పి, చేయలేదని, నిరుద్యోగులు కోసం డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తామని చెప్పి చేయలేదని, యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని,ఎంఎస్ఎంఈ సెక్టార్ లో ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని, బాబు వస్తే జాబు వస్తుందని నమ్మిన యువత "చంద్రబాబు వెన్నుపోటు"కు బలైపోయారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాంతవరకు రాష్ట్రంలో యువత భారీగా తరలివచ్చి ఈ ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేసి, ఇచ్చిన హామీలు నెరవేరేంతవరకు పోరాడాలని యువతకు పిలుపునిచ్చారు.

## వంచంగిలో వైజాగ్ మెడికవర్

# హాస్పిటల్ ఉచిత సేవలు

### 180 మందికి కంటి పరీక్షలు






**రాజవొమ్మంగి పెన్ పవర్ జూన్ 22**
రాజవొమ్మంగి మండలం లోనివంచంగి గ్రామ సచివాలయం వద్ద విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్( ఎంవిపి) డా,, జి. శేషగిరి, సిహెచ్ నాగు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు.మాజీ సర్పంచులుతమదాల సరస్వతి, సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపు లో ఉచితంగా బీపీ, షుగర్, ఇసీజీ, పాప్ స్మియర్, ఐ చెకప్, డాక్టర్ కాన్సెల్టేషన్, ఉచిత మందులు అందజేశారు. 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా కంటి సమస్యతో బాధపడుతున్న17మందిని గుర్తించి కంటి ఆపరేషన్ కు తీసుకు వెళ్ళినట్లు వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచులు తమదాలసత్యనారాయణ సరస్వతి,కుంట్రు మాణిక్యం, డబ్బా రాజమోహన్, దురిపల్లి రత్నరాజు , చేవల జయబాబు, కోసూరి చిన్నబ్బాయి (పిసా చైర్మన్),గోవిందు నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.మెడికవర్ హాస్పిటల్ :-డా,, జి భాగ్యరాజ్ (జనరల్ మెడిసిన్ ), డా, వై శ్రవణ్ కుమార్ (కార్డియోలేజీ), అభిరామ్ (మార్కెటింగ్), నీరజ, దిగాల్, మురారి, పుష్పగిరి హాస్పిటల్ వైద్యులు ఎంఎస్ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

# పెనుమంట్రలో

# పల్లె పల్లెకు మన పితాని

### ప్రజలతో ముఖాముఖి కలవనున్న పితాని

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 23:**



ఆచంట శాసనసభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సోమవారం అయన ప్రజాసేవా యాత్ర పల్లె పల్లెకు.. మన పితాని కార్యక్రమంలో భాగంగా పెనుమంట్ర మండలంలోని కొయ్యేటి పాడు గ్రామాన్ని సందర్శించనున్నారని ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో ఆయన గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద మండల స్థాయి అధికారులు మరియు గ్రామ ప్రజలతో ముఖాముఖి చర్చ నిర్వహించనున్నారు. ఈ ముఖాముఖి సమావేశంలో గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి, అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిశీలించనున్నారు. అనంతరం అదే గ్రామంలో కూటమి కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం జరుగనుంది. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ కూటమిలోని కీలక కార్యకర్తలతో మాట్లాడి, పార్టీ బలోపేతంపై దృష్టి సారించనున్నారని ఎమ్మెల్యే కార్యాలయం వెల్లడించింది.

## వంతాడలో నాటు సారాయి స్థావరాలపై

# ఎక్సైజ్ శాఖ దాడులు..

### - 800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 22 :**
కాకినాడ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకుమారి ఆదేశాల మేరకు ప్రత్తిపాడు మండలం వంతాడ గ్రామంలో నాటు సారాయి స్థావరాలపై ప్రొహిబిషన్ - ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో 800 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేసినట్లు ప్రత్తిపాడు ప్రొహిబిషన్ - ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శివ ప్రసాద్ తెలిపారు. నాటు మద్యం తయారీని అరికట్టేందుకు ఈ దాడులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చర్యల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ పున్నం వంశీ రామ్ తో పాటు ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# జూన్ 23న పిజిఅర్ఎస్ కార్యక్రమం

## యథాతథంగా నిర్వహణ

### తహసీల్దార్ వై.రవి కుమార్

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 22:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని వేగవంతంగా పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన పిజిఅర్ఎస్ (ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ) కార్యక్రమం జూన్ 23, సోమవారం నాడు యథాతథంగా నిర్వహించబడుతుందని మండల తహసీల్దార్ వై. రవికుమార్ తెలిపారు. ఈ మేరకు అయన ఒక ప్రకటనలో పేర్కొంటూ, ప్రజలు తమ ఫిర్యాదులను మండల స్థాయి కార్యాలయాల్లో సమర్పించవచ్చని తెలిపారు. అలాగే అధికారిక వెబ్‌సైట్‌లోనూ తమ ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఫిర్యాదుదారులు తమ ఫిర్యాదుల స్థితిని తెలుసుకోవాలనుకుంటే టోల్ ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేసి పూర్తి సమాచారం పొందవచ్చని అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చే సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మార్గాలు నిర్దేశించడమే లక్ష్యమని అయన స్పష్టం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని అయన పేర్కొన్నారు.



## నేడు వేలంక సబ్ స్టేషన్ పరిధిలో

# విద్యుత్ అంతరాయం

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 22:**
నేడు కిర్లంపూడి మండలం వేలంక సబ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుండ నున్నట్లు జగ్గంపేట విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీరభద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంక పరిధిలోని వేలంకతోపాటు కిర్లంపూడి, చిల్లంగి, జగపతినగరం, గ్రామాలలో చెట్టుకొమ్మలు తొలగింపుతోపాటు, సబ్ స్టేషన్ మరమ్మత్తులు నిమిత్తము ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2: గంటల వరకు విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# ఘనంగా పొలం రాజుల పండుగ

**వి.ఆర్.పురం పెన్.పెన్.పవర్.జూన్.22**
మండలంలోని రేఖపల్లి గొల్లగూడెం గ్రామంలో ఆదివారం చింతం వెంకటేశ్వర్లు,కట్టిపోయిన సత్యనారాయ,మోడెం వీరస్వామి,మోడెం పిచ్చయ్య తదితర గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో పొలం రాజుల పండగను ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రతి సంవత్సరం జూన్ నెలలో వచ్చే పొలం రాజుల పండుగ రోజున భక్తులు తలకు స్థాన్నాలు చేసి భక్తిశ్రద్ధలతో రాజులను ఆరాధిస్తారు.అనంతరం పొలం రాజులకు భక్తులు మ్నొక్కుకున్న కోళ్లు మేకలను పొలం రాజుల దగ్గర భలిగా ఇస్తారు.పొలం రాజుల పండుగ ముగింపు తర్వాత తమతమ భూమిలో విత్తనాలు వేస్తారు.ఈ పండుగ రోజున కుటుంబ సభ్యులందరూ ఆనందంగా జరుపు కుంటారు.పొలం రాజుల పండుగ కార్యక్రమంలో యాదవ్,సంఘం మండల ప్రెసిడెంట్ మోడెం నరేష్,యాదవ్ సంఘం మండల జాయింట్ సెక్రెటరీ మోడెం రాజేష్,మండల యాదవ్,సంఘం సెక్రెటరీ కట్టిపోయిన వినోద్ కుమార్, మేకల మాధవరావు.మోడెం బద్రి మోడెం అప్పన్న బాబు కట్టి బోయిన దేవిడ్ రాజ్. కట్టి బోయిన రాజు. మోడెం వీర్రాజు మోడెం ప్రశాంత్,వెరిడెం వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## మండల టిడిపి ఉపాధ్యక్షునిగా కాలా జయరాజు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 22**

ఆలమూరు మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా సూర్యారావు పేట గ్రామానికి చెందిన కాలా జయరాజు ను నియమిస్తూ ఆదివారం కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలలో జయరాజు కుటుంబ సభ్యులు సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే



బండారు సత్యానందరావుకు నమ్మకస్తుడుగా ఉంటారు. అలాగే గ్రామంలో బూత్ కన్వీనర్ గా ఉంటూ ప్రతి సమస్యలను చాకచక్యంగా తనదైన శైలిలో పరిష్కరిస్తూ వస్తున్నారు. మండలంలో వివాదరహితుడిగా ఉంటూ అన్ని వర్గాల వారిని కలుపుకొని వెళ్లడంలో జయరాజు దిట్ట. అందుకనే ఆయనకు కీలకమైన ఈ పదవిని అప్పగించి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానన్నారు. తనకు ఈ పదవి రావడానికి కారకులైన ఎమ్మెల్యే సత్యానందరావుకు,ఈదల సత్తిబాబుకు,సలాది నాగేశ్వరరావుకు,వంటిపల్లి సతీష్ కు,బీసీ నాయకులకు,ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇశ్రాయేల్ తండ్రి వెంకట్రావు మృతిపట్ల ప్రముఖుల సానుభూతి



**కె గంగవరం పెన్ పవర్ జూన్ 22:**

కే. గంగవరం మండలం మసకపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మేడిశెట్టి ఇశ్రాయేల్ తండ్రి వెంకట్రావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ విషాద సమయంలో పలువురు రాజకీయ ప్రముఖులు వారి కుటుంబాన్ని పరామర్శించారు.మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం,అలాగే తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ ఇశ్రాయేల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట పలువురు స్థానిక నాయకులు, ప్రముఖులు కూడా పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పి పరామర్శించారు. వెంకట్రావు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## రౌతులపూడి రైతుల వినతి

### కాలువల పూడిక తొలగింపుకు ఎమ్మెల్యే హామీ

**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 22 :**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి గ్రామ రైతులు తమ సాగునీటి సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాను ఆదివారం కలిశారు. పెద శంకర్లపూడిలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో రైతులు, "పంటకాలువలు అన్నీ పూడికతో నిండిపోయాయి. కాలువ చివర ఉన్న భూములకు నీరు





అందక పంటలు ఎండిపోతున్నాయి," అని విన్నవించారు. రైతుల విన్నపాన్ని గమనించిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ, కాలువల పూడిక తొలగింపు పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వంలోనే బీసీలకు అందలం

• కష్టించి పని చేసే నాయకులకు తగిన గుర్తింపు • మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవంలో మంత్రి సుభాష్





**మండపేట, పెన్ పవర్, జూన్ 22**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే బీసీలకు పెద్దపీట వేసి, వారికి రాజ్యాధికారం దక్కేలా కృషి చేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, ఇరిగేషన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ వేగుళ్ల లీలా కృష్ణ, కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం విజయవంతంగా జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బీసీలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ.. రాజ్యాంగబద్ధంగా దక్కాల్సిన పదవులు బీసీలకు కల్పించామన్నారు. గత వైసిపి పాలనలో రిజర్వేషన్ల కోత పెట్టి బీసీలకు రాజ్యాధికారం తగ్గకుండా అడ్డు తగిలారన్నారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్లో 42,456 కోట్లు కేటాయించి వారి సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం ఇచ్చి గౌరవించడం జరుగుతుం దన్నారు. దీనిలో భాగంగానే మండపేట మార్కెట్ చైర్మన్ గా చింతపల్లి రామకృష్ణకు అవకాశం దక్కిందని అన్నారు. తొలుత ఓపెన్ టాప్ వాహనంలో మంత్రి సుభాష్ తో పాటు నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ తదితరులు ప్రజలకు అభి వాదం చేస్తూ ఊరేగింపుగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరరావు, జనసేన ఇన్చార్జి, ఇరిగేషన్ బోర్డు కమిటీ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గూడల జయబాబు,మాజీ ఎమ్మెల్సీ వివివీ చౌదరి, వీర్రెడ్డి, పిల్లి సత్తిబాబు, చుండ్రు ప్రకాష్, మట్టా నాగబాబు, కూటమి నాయకులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కు, వైస్ చైర్మన్ బాపిరాజు కు, పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుద్యోగ యువతకు శుభవార్త

### ఈనెల 25న మెగా జాబ్ మేళా

**కొత్తపేట, పెన్ పవర్, జూన్ 22**



కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మెగాజాబ్ మేళాను నిర్వహిస్తున్నారు.ఈసందర్భంగా సంబంధించిన జిల్లా అధికారి డి.హరిశేషు మెగాజాబ్ మేళాను జూన్ 25న తేదిన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆయన మాట్లాడుతూ కొత్తపేట చుట్టుపక్కల గ్రామాల్లో నిరుద్యోగ యువతీ, యువకులు పరిశ్రమలు సేవా రంగాల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకావాలని చూసించారు. సుమారుగా 11 కంపెనీలకు సంబంధించిన 4వందల ఖాళీలు భర్తీ చేయడానికి జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పదవతరగతి ,ఇంటర్, ఐ.టి.ఐ



ANDHRA PRADESH STATE SKILL DEVELOPMENT CORPORATION
DEPARTMENT OF SKILLS DEVELOPMENT & TRAINING
GOVERNMENT OF ANDHRA PRADESH
JOB MELA - 2025
25th June 2025 , Wednesday , 10:00 AM
VENUE KAPU KALYANA MENDAPAM, Near Post Office, KOTHAPETA

| Sl No | Company Name | Job Role | Qualifications | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | I-Process (ICICI) | Bank Executives | B.Sc / M.Sc (Chem / Aquaculture / Microbiology) | All Over AP & TS | Rs.18,000/- to Rs.22,000/- | 30 | Male& Female | 18 - 35 |
| 2 | Premier Health Care Services | Nursing & Care Takers | SSC to Degree | All Over AP & TS | Rs.16,000/- to Rs.30,000/- | 25 | Male& Female | 20 - 50 |
| 3 | CROP ONE | BPO/Telecaller/ CSE Executives | Any Degree/ Post Graduate | HYDERABAD | Rs.12,000/- to Rs.15,000/- | 50 | Male& Female | 18 - 35 |
| 4 | COVALERNT LABS | Production/ QA/QC | Dipola/B.Sc/M.Sc/ B.Tech (Chemistry) | All Over AP & TS | Rs.22,000/- Travel+Food Subsidy | 50 | Male | 18- 35 |
| 5 | Dhanalakshmi Pvt.Ltd | Technician | ITI/Diploma/ Any Degree | HYDERABAD | Rs.15,000/- Accomidation +Food Sub. | 40 | Male& Female | 18 - 35 |
| 6 | Daikin | Technician | SSC/Inter/ ITI/Diploma | Tirupathi | Rs.13,500/- per Month | 30 | Male& Female | 18 - 30 |
| 7 | Saras India Pvt Ltd | Multiple openings (IT&Non IT) | Any Degree/ Post Graduate | HYDERABAD | Rs.15,000/- to Rs.22,000/- | 40 | Male& Female | 18 - 35 |
| 8 | TEAMLEASE | Relationship Executive | 10th ,Inter, Degree | Amamalapuram, Kakinada,Ravulapalem,Mummidivaram | to Rs. 18000/- + Incentives | 40 | Male & Female | 18 - 35 |
| 9 | HERO MOTO CROP LTD | ASSEMBLING | ITI,INTER | SRICITY TADA | Rs.20,000/- per Month | 75 | Male & Female | 18 - 25 |
| 10 | SSR LTL Trainings Pvt.Ltd | HR Executives | M.B.A/MHRM /BBA | Andhra Pradesh &Telangana | Rs.10,000/- to Rs.30,000/- | 20 | Male& Female | 18 - 50 |
| | | Assistant Manager | Degree +Exp. | Andhra Pradesh &Telangana | Rs.10,000/- to Rs.29,000/- | 15 | Male& Female | 19 - 50 |
| | | Teacher, BDE | Any Degree | Andhra Pradesh &Telangana | Rs.10,000/- to Rs.25,000/- | 15 | Male& Female | 20 - 50 |
| 11 | SIVANIK Pvt.Ltd | Digital Marketing&Graphic Designer | Good Computer Skills | Andhra Pradesh &Telangana | Rs.10,000/- to Rs.27,000/- | 20 | Male& Female | 18 - 50 |
| | | App Developers | Inter & Above | Andhra Pradesh &Telangana | Rs.10,000/- to Rs.25,000/- | 20 | Male& Female | 18 - 50 |
| | | Tele Callers | Inter & Above | Andhra Pradesh &Telangana | Rs.10,000 to Rs.20,000 | 15 | Male& Female | 19 - 50 |

9000831156 – 8247645389 - 9988853335 – 8712655686 - 8790118349

, డిగ్రీ, డిప్లొమా,పాలిటెక్నిక్,బీ.టెక్.ఎం. బి.ఏ, ఎంఎస్సీ కెమిస్ట్రీ, విద్యా అర్హతలు ఉన్న యువతి యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానంద రావు తెలియజేశారు.నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాకు సంబంధించిన తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు సంప్రదించాల్సిన సెల్ నెంబర్లు,స్కిల్ హబ్ కోఆర్డినేటర్ం91 90008 31156,రాజేంద్ర ప్రసాద్ ప్లేస్మెంట్ ఆఫీసర్ 9704414258?., కంఠంశెట్టి శ్రీనివాసరావు. 9849732777 ఈ నెంబర్లు లో సంప్రదించాలని తెలిపారు.

## ఉరి వేసుకుని సర్వేయర్ ఉద్యోగి ఆత్మహత్య...

**దేవీపట్నం,పెన్ పవర్,జూన్ 22:**

దేవీపట్నం మండలం పెనికెలపాడు కాలనీకి చెందిన సిహెచ్ దుర్గాప్రసాద్ తన ఇంట్లో ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దుర్గాప్రసాద్ రంపచోడవరం మండలం బందపల్లి సచివాలయంలో సర్వేయర్గాగా పని చేస్తున్నాడు. ఉరివేసుకున్న అతనిని కుటుంబ సభ్యులు గోకవరం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు పరీక్షించి వెల్లడించారని మృతుడి భార్య బుల్లమ్మ తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.



## ఏడువారాల వెంకన్నకు లక్ష రూపాయలు విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 22**

కోనసము తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వేలాది గా భక్తులు తరలివచ్చి ఏడువారాల వెంకన్న నోము నోచుకుంటున్నారు. ఆదివారం స్వామివారి ఆలయ సన్నిధిలో వేకువ జామున మేలుకొలుపు సేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ, విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అత్యంత వైభవం నిర్వహించారు. అమ్మవారి వసంత మండపంలో నిత్య కళ్యాణం అష్టోత్తర పూజలో అత్యధిక సంఖ్యలో భక్తుల పాల్గొని స్వామివారి ప్రసాదాల స్వీకరించారు. ఆలయ సన్నిధిలో నూతనంగా నిర్వహిస్తున్న శ్రీ వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి భద్రాద్రి కొత్తగూడెం కి చెందిన శ్రీధర శ్రీ వల్లి దంపతులు 1,00,116 రూ, విరాళంగా అందజేశారు వీరిని ఆలయచ్చుకలు వేదమంత్రాల తో ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషన్ ఎన్.ఎస్. చక్రధరరావు స్వామి వారి చిత్ర పటాన్ని అందించారు.

## ఆర్యవటంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం.. మంత్రి సుభాష్ విమర్శ

### కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి



**కాజులూరు, జూన్ 22 (పెన్ పవర్):**

కాజులూరు మండల పరిధిలోని ఆర్యవటం గ్రామంలో ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, మార్కెట్ సెంటర్లో చాపల షెడ్డు నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో గ్రామీణాభివృద్ధికి తూటా పడ్డదని విమర్శించారు. "అప్పటి పాలనలో అభివృద్ధి అంకురించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే గ్రామాల్లో గణనీయమైన అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి," అని తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి "రప్పా రప్పా" అంటూ డైలాగులు చెప్పినా, అభివృద్ధి చేయలేదంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమానికి ముందు మంత్రి సుభాష్కు గ్రామస్థులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఒక రైతుకు మంజూరు అయిన ట్రాక్టరును స్వయంగా మంత్రి నడిపి, ఆ రైతు అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధి దిశగా మరింత ఆశాజనకంగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనం సూర్యవతి, జడ్పిటిసి వనం వెంకట సుబ్బారావు, పోలిశెట్టి చంద్రశేఖర్, చుండ్రు వీర్రాజు చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు చవ్వాకుల డాక్టర్ బాబు, కోట తాతబ్బాయి, పెంకే అప్పారావు, సనపల ధనరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుపూడి దొరబాబు, గొల్లపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను, దేగల సతీష్, చందాల ఆది నారాయణ,దడాల నాగార్జున, అంగర కృష్ణ, అంగర శ్రీను, పుల్లెపు ఆనంద్ కుమార్,పి.ఎన్.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి కె. సూరిబాబు, గ్రామ సచివాలయ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 22**
రోడ్డు ప్రమాదంలో ఓ వివాహిత మృతి చెందగా, ఆమె భర్త, కుమారుడు, మనవడకి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదం ఆలమూరు మండలంలోని చొప్పెల్ల గ్రామంలో 216 (ఏ) నెంబర్ గల జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం గోపాలపురం గ్రామానికి చెందిన మేకా స్వామి, తన భార్య మంగతాయారు, తన కుమారుడు,మనవడితో కలిసి రాజమహేంద్రవరంకు ఏపీ 40 ఏఎల్ 9396 నెంబరు గల ద్విచక్ర వాహనముపై ఆదివారం ఉదయం బయలుదేరారు. చొప్పెల్ల గ్రామం వచ్చేసరికి ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనానికి వెనుక కూర్చున్న మేక మంగతాయారు(38) ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోవడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న హైవే, పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను నియంత్రించారు. దీనిపై స్థానిక ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# అగ్ని బాధితులకు ఇరవైవేలు నగదు అందజేత

-వి.ఆర్.పురం వడ్డికుల సంఘం యువత



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.22**
మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా రెండు గృహాలు అగ్నికు ఆహుతి కావడంతో ముత్యాల సుందర్,రాములు ఎం.రమేష్,వారి వారి నిత్యావసర వస్తువులు వంట సామగ్రి దుస్తులు సర్వం కోల్పోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న వి.ఆర్.పురం వడ్డికుల సంఘం యువత తరుపున అగ్ని భాధితులకు ఇరవైవేలు నగదును అందజేశారు.వి.ఆర్.పురం వడ్డికుల సంఘం యువత మాట్లాడుతూ మన మండలంలో ఎవరికైనా అనుకోకుండా ఇలా జరిగి నప్పుడు ప్రతి ఒక్కరూ మానవతా దృష్తంతో సహాయ సహకారాలు అందించాలని,కోరారు.సీతంపేట అగ్ని భాధితులు వి.ఆర్.పురం వడ్డికుల సంఘం యువతకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొర్రా నరసింహ రావు,ముత్యాల సిద్దు,బొర్రా నరేష్,ముత్యాల శేఖర్, శ్రీధర్,కడుపు రాజు,ప్రవీణ్, రాంబాబు,వాసు, తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డు వైసిపి అధ్యక్షుడు గురజాపు రవికి అభినందనలు

- చేపల నూకరాజు ఆధ్వర్యంలో చీరలు నిత్యవసరాలు పంపిణీ
- సత్కరించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 22** :చేపల నూకరాజు ఆధ్వర్యంలోవైయస్సార్సీపి 38వ వార్డు అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన గురజాపు రవి అభినందన సభ జరిగిం ది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసు పల్లి గణేష్ కుమార్ హాజరై గురజాపు రవినీ సత్కరించారు. ముందుగా వాసుపల్లికి ఘన స్వాగతం పలికి సాలువా కప్పి సన్మానించారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదగా పేదలకు నిత్యవసర సరుకులు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ పేదల పక్షపాతి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం త్వరలో సరికొత్తగా అవతరించబోతుందన్నారు. ప్రజల ఆశీస్సులతో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారని వాసుపల్లి వెల్లడించారు. గురజాపు రవి పై ఆదరభిమానాలు చూపిస్తున్న స్థానికు లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మంచి సేవా కార్యక్రమం నిర్వహించిన చేపల నూకరాజును వాసుపల్లి అభినందించారు.
ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ససపల రవీంద్ర భరత్ 38వ వార్డు యూత్ అధ్యక్షుడు చేపల నూకరాజు, వైసీపీ సీనియర్ నేత పాటోజు ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సారిపల్లి అరుణ, వైసీపీ యూత్ లండా నూకరా జు, అర్జున్ ప్రసాద్, 39వ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, చొడిపల్లి ధనరాజు, సాగర్, అకుల శ్యామ్, రామరాజు, అయ్యప్ప, కొనర కిరణ్, కొనరు సురేష్, అన్మోల్, పట్నాల సతీష్, పాటో జి నాని, చేపల ప్రసాద్, దూడ అప్పలరాజు, జుత్తాడ సురేష్, గొరస నానాజీ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు సారధ్యంలో పార్టీ సారథులు సైనికుల్లా పనిచేయాలి

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు..





**రావులపాలెం పెన్ పవర్ జూన్ 22**
కొత్తపేట నియోజకవర్గం లో ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం మండలాలలో నూతన కమిటీలను ప్రకటించిన పరిశీలకులు.. నియోజక వర్గం ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం మండలాల బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు, క్లస్టర్, గ్రామ కమిటీలు, మండల పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాలు ఎన్నిక ప్రక్రియ పార్టీ పరిశీలకులు వాసి రెడ్డి రాంబాబు సమక్షంలో ఎన్నుకున్నారు.నూతనంగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు. నూతనంగా ఎంపికైన పార్టీ సారథులు పార్టీ బాధ్యతలు సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు .కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, పెంకె వెంకటేష్, కొల్లాబత్తుల అప్పారావు, ఆత్రేయపురం మండల పరిశీలకులు సూదా బాబ్జి, కొత్తపేట మండల పరిశీలకులు యరగటపు బాబ్జి, ఆలమూరు మండల పరిశీలకులు చిట్టూరి శ్రీనివాస్, రావులపాలెం మండలం పరిశీలకులు మొల్లేటి శ్రీనివాస్ పాల్గొని పార్టీ నూతన సారధులను పరిచయం చేశారు.. ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కూసంపూడి రామకృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శిగా గుడేల నాగేంద్ర, కొత్తపేట మండలం టీడీపీ అధ్యక్షుడు గా గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వర రావు, ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు గా ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి గా సలాది నాగేశ్వరరావు రావులపాలెం మండలం టీడీపీ అధ్యక్షుడు గా కొప్పిశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జక్కంపూడి బాలాజీ ఎన్నికను పరిశీలకులు ప్రకటించారు... సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు ముదునూరు వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు ,కముజు గంగాధర్ రావు, గుత్తుల పట్టాభి రామారావు , జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

# పునాది ప్లెన్త్ భీమ్ లేక గొయ్యి ఏర్పడిన హౌసింగ్ కాలనీ






**వై రామవరం, పెన్ పవర్, జూన్ 22 :**
హౌసింగ్ కాలనీకి పునాది లేకపోవడం,ప్లెన్త్ భీమ్ లేకపోవడంతో కొద్దిపాటి వర్షానికే గొయ్యి ఏర్పడింది పలువురు అంటున్నారు.
మండలంలో ప్రధాన మంత్రి జన్ మన్ ద్వారా కొండ రెడ్లకు మంజూరైన హౌసింగ్ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా నాసిరకం మెటీరియల్ వాడడం వల్ల పునాదిలోనే లోపాలు తలెత్తుతున్నాయని స్థానికుల ఆరోపిస్తున్నారు. హౌసింగ్ కాలనీ కు పునాదులు తీయకుండా భూమి మీదే ప్లెన్త్ భీమ్ వేయకుండా పునాది నిర్మించడంతో పునాది కింద కొద్దిపాటి వర్షానికి కొట్టుకొని పోయిందని అంటున్నారు. మండలంలో దాలిపాడులో ఒక గిరిజనుడికి సంబంధించిన హౌసింగ్ కాలనీ పునాది క్రింది భాగం వర్షానికి గొయ్యి ఏర్పడిందని స్థానికులు తెలిపారు. కాంట్రాక్టర్లే నిబంధనలకు విరుద్ధంగా పి వి టి జి లకు నిర్మించే హౌసింగ్ కాలనీలు నిర్మిస్తూ ఉంటే ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికుల ఆరోపిస్తున్నారు. పదికాలాలపాటు పదిలంగా ఉండవలసిన హౌసింగ్ కాలనీల నిర్మాణాలను నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని పలువురు కోరుచున్నారు.

# గిరిజన పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి.

## ఇరాగయి పంచాయతీ మారుమూల గ్రామాల్లో పర్యటించిన సిపిఎం నాయకులు.





**అరకులోయ పెన్ పవర్ 22 :**గిరిజన ఏజెన్సీ పల్లెల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, గిరిజన సంఘం నాయకులు ఆదివారం ఒక పత్రిక ప్రకటన డిమాండ్ చేశారు.ఇరాగయి పంచాయతీ మారుమూల గ్రామాల్లో పర్యటించిన సిపిఎం నాయకులు. పార్టీ మండల కమిటీ సభ్యులు పి రామన్న అరకు మండలం ఇరాగాయి పంచాయతీలో రోడ్డు సదుపాయం లేకుండా సతమతమవుతున్న గ్రామాలు విద్య వైద్య పరంగా అభివృద్ధిలో దూరంగా ,తోటవలస. బోరకొండ .సోరుపోదర్. పెద్దగరువు. . దోను గుమి, జరలాంగి . కారమాన్ వలస .గతపాడు .నంద గ్రామాలకు రోడ్డు సదుపాయం లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. సుమారు 2000.మంది జనాభా జీవనం కొనసాగుతున్నారు ఆరోగ్యం సమస్య వచ్చినప్పుడు ఆస్పత్రికి రావాలంటే అంబులెన్స్ వెళ్లలేని పరిస్థితి గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధి నుంచి సుమారు 30, కిలోమీటర్లు పైబడిన గ్రామాలకు కనీసం రోడ్డు సదుపాయం పైన ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని గ్రామంలో రోడ్డు సదుపాయం కల్పించాలని, గ్రామస్తులు అందరు డిమాండ్ చేశారు. అంబులెన్స్ అందుబాటు లేకపోవడం వల్ల అనేకమంది మరణాలు పడుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డు సదుపాయం కల్పించాలని 9 గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నంద గ్రామ ప్రజలతో గతపడు గ్రామ ప్రజలకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్డు సదుపాయం కల్పించకపోతే భవిష్యత్తులో 9 గ్రామ ప్రజలు కూడా తహసిల్దార్ కార్యాలయంలో అలాగే కలెక్టర్ కార్యాలయంలో ధర్నా చేపడతామని గ్రామస్తులందరు కూడా ప్రభుత్వానికి హెచ్చరిక చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు. ఎస్ శంకర్ రావు. ఏం సు రయ్య.జె సుబ్బారావు ఓ సన్యాసి
డీ భాస్కరరావు జె తిరుపతి ఎం సీతమ్మ. మారకమ్మ ఎం పార్వతీ పి చిన్నమి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభిమానుల నడుమ గొందేశి శ్రీనివాసరెడ్డి కి సన్మానం





గాజువాక :పెన్ పవర్ ,జూన్ 22 జీవీఎంసీ 75 అవార్డు వైసిపి నూతన అధ్యక్షుడు గా నియమితులైన గొందేశి శ్రీనివాసరెడ్డి కి అభిమానుల నడుమ ఘన సత్కారం జరిగింది. నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతం లో భాగంగా వార్డు అధ్యక్షుడు ను నియమించారు. జీవీఎంసీ 75 వ వార్డు వార్డు అధ్యక్షునిగా తనని నియమించడం చాలా సంతోషం గా ఉందని నూతన అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్ రెడ్డి అన్నారు . ఆదివారం శ్రీనివాస్ రెడ్డి నివాసం లో వైసిపి పార్టీ వార్డు ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ స్థాపన నుండి నేటి వరకు కూడా పెద్దలు మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, దేవన్ రెడ్డి వెంటే నడిచి పార్టీ బలోపేతం కు చేసిన కృషి ని గుర్తించి నేడు తమ వార్డు అధ్యక్షులు గా అవకాశం ఇచ్చారాని అందుకు జీవితాంతం ఋణపడి ఉంటామన్నారు. అధ్యక్షులుగా తమకు అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు కేకే రాజు కు, స్థానిక మాజీ శాసనసభ్యుడు తిప్పల నాగిరెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు . వార్డులో ప్రతి ఒక్కరిని కలుపుకొని వార్డు అభివృద్ధి తోపాటు పార్టీ బలోపేతం కు కృషి చేస్తానని అన్నారు .

ఈ కార్యక్రమంలో మారేడుపూడి పరదేశి , గొందేశి వెంకటరమణారెడ్డి, పెట్టా రెడ్డి, గొందేశి పైడి రెడ్డి,గొందేశి అప్పల రెడ్డి , అండి బోయిన అప్పారావు, పిట్ట రమణ, ములకలపల్లి వెంకటేష్, పెట్టా కుంచారావు, పాల అప్పల రెడ్డి, నీలాపు పరదేశి , కోరుబిల్ల అప్పారావు , నమ్మి సింహాద్రి , గొందేసి నాగు,గొందేశి అప్పల రెడ్డి, వంశి, గేదెల మధుసూదన్, వంగలపూడి శ్రీను, కనితి శివ,గొందేశి రాము, వానపల్లి ప్రసాద్, వాసు అప్పల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## వైఎస్సార్సీపీ పిలుపు మేరకు పాడేరు లో భారీ నిరసన ర్యాలీ

- ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి కోసం పోరాటం
- యువత తరరావాలని పిలుపు



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 22:రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఏడాది కాలంగా చెల్లించకపోవడంతో పాటు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేసిన విషయంపై నిరసన తెలియజేస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూన్ 23, 2025 (సోమవారం) నాడు పాడేరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు జీకే వీధి వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్ వెల్లడించారు.ఈ నిరసన కార్యక్రమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా పార్టీ అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు గౌరవ మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు మేరకు జరుగనుంది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని విద్యార్థి యువజన విభాగ నాయకులు, జడ్పిటిసి, ఎంపీపీ,వైస్ ఎంపీపీ,సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర విభాగ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ భాగస్వామ్యమవాలని, అందరూ పాడేరు చేరి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కంకిపాటి గిరిప్రసాద్ కోరారు.ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయనున్నారు. విద్య, ఉపాధిపై యువత ఎదుర్కొంటున్న అన్యాయంపై ఈ నిరసన ప్రభావవంతంగా ఉండాలని నాయకత్వం భావిస్తోంది.

## వైకుంఠ వెంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకాలు, విశిష్ట హెూమం -గరుడ విగ్రహ ప్రాణ ప్రతిష్ట



గాజువాక: పెన్ పవర్ ,జూన్ 22 జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ స్వామివారికి మహాభిషేకం గరుడ స్వామి వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఆంధ్రప్రదేశ్ సాదు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాస నంద సరస్వతి స్వామి చేతుల మీదుగా గరుడ విగ్రహం ప్రాణ ప్రతిష్టను ఘనం గా నిర్వహించారు . ధ్వజస్తంభం స్థాపించి 16 రోజుల సందర్భంగా గరుడ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట అభిషేకాలు విశిష్ట పూజలు ఆలయ ప్రధాన అర్చకులు పరిహారం మణికుమార్ ఆచార్యులు, కార్యక్రమ ప్రధాన అర్చకులు హరికృష్ణ ఆచార్యులు చేతుల మీదుగా అభిషేకములు హెూమము జరిపించారు. అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో శ్రీరామమూర్తి రాజు, పార్వతి దేవి దంపతులు,మిత్తనఅప్పల్ రెడ్డి, పెంటకోట నాగేశ్వరరావు, పెంటకోట రాజు ఆలయ సేవకులు ఆలయ పోషకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణా నదికి వరదపోటు



పెన్ పవర్, జూన్ 22 మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో తెలంగాణ ప్రాజెక్టుల్లోకి వరద పోటెత్తుతోంది. పైనుంచి వస్తున్న వరద నీటితో జూరాల డ్యామ్‌కు వరద నీరు చేరుతోంది. ఈ సీజన్‌లో రెండోసారి అధికారులు డ్యామ్ గేట్లు ఎత్తి నీటిని కిందికి వదులుతున్నారు. దీంతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటోంది.

శ్రీశైలం డ్యామ్ నెమ్మదిగా జల కళ సంతరించుకుంటోంది. ప్రస్తుతం శ్రీశైలం జలాశయానికి 60,587 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందని అధికారులు చెప్పారు. అయితే, డ్యామ్ నుంచి ప్రస్తుతానికి నీటిని వదలడంలేదు. డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 854.20 అడుగులకు చేరింది. శ్రీశైలం జలాశయం నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు, ప్రస్తుతం 89.7132 టీఎంసీలకు చేరిందని అధికారులు వివరించారు. ప్రస్తుతం కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశామని చెప్పారు.

## జివిఎంసి లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక





- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు.
- జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్.

విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 22. : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయా లలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 జూన్ 23 వ తేదీ సోమవా రం ఉదయం 11.00 గంటల నుండి మధ్యా హ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జూన్ 23 వ తేదీ సోమవారం ఉద యం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమ స్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజ లకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియ చేశా రు.

## బహుముఖ వ్యూహంతో గంజాయి అక్రమ రవాణను నియంత్రణ



విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 22 :విజయనగరం జిల్లాలో గంజాయి అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగంను నియంత్రిం చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం చెక్ పోస్టులు ఏర్పాటు, డైనమిక్ వాహన తనిఖీలు చేపట్టడం, అక్రమ రవాణకు బాధ్యులైన ప్రధాన నిందితులను గుర్తించి, వారిని కేసుల్లో నిందితు లుగా చేర్చడం, గంజాయి వ్యాపారాలతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను సీజ్ చేయడం, వారిపై హిస్టరీ షీట్లు ప్రారంభించి నిఘా పెట్టడం, గంజాయి వినియోగం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు వివరించి, వారిని చైతన్యపర్చడం వంటి బహుముఖ వ్యూహాలను అమలు చేస్తూ, గంజాయిని కట్టడి చేస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 22న తెలిపారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - జిల్లాలో గంజా యి అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగంను నియంత్రించేందుకు బహుముఖ వ్యూహాలను అమలు చేసి, సత్ఫలితాలు సాధించామన్నారు. అక్రమ రవాణను నియంత్రించేందుకు ప్రధాన మార్గాలను గుర్తించి, ఆయా మార్గాల్లో నాలుగు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహ న తనిఖీలు చేపడుతున్నామన్నారు. అంతేకా కుండా, ప్రతీ రోజూ ఆయా మార్గాల్లో ఆకస్మికం గా 10 చోట్ల డైనమిక్ వాహన తనిఖీలు చేపడు తున్నామన్నారు. గంజాయి అక్రమ రవాణ చేస్తూ పట్టుబడిన నిందితులను అరెస్టు చేయ డమే కాకుండా, అందుకు బాధ్యులైన ప్రధాన వ్యక్తులను కూడా నిందితులుగా చేర్చి, వారిని అరెస్టు చేస్తున్నామన్నారు. గంజాయి వ్యాపా రాలు సాగించే వ్యక్తులను గుర్తించి, వారిపై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిఘా పెడుతున్నామన్నారు. గంజాయి అక్రమ రవా ణ, విక్రయాలను ప్రధాన వ్యాపారాలుగు సాగిం చే వ్యక్తులు కూడబెట్టిన అక్రమ ఆస్తులను గుర్తించి, వాటిని అటాచ్ చేస్తున్నామన్నారు. గంజాయి వినియోగం వలన కలిగే అనర్ధాలను విద్యార్థులు, యువత, ప్రజలకు 'సంకల్పం' కార్యక్రమాలతోను, ప్రచార రథంతో విస్తృతంగా ప్రచారం చేస్తూ, ప్రజల్లోచైతన్యం నింపుతున్నా మని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

గత సంవత్సరంలో గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతున్న వారిపై 88 కేసులు నమోదు చేసి, 2,157 కిలోల గంజాయి, 78 గ్రాముల నల్లమందును, అక్రమ రవాణకు వినియోగిం చిన 30 వాహనాలను సీజ్ చేయడంతో పాటు,288మంది నిందితులను అరెస్టు చేసామ న్నారు. అదే విధంగా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 52 కేసులు నమోదు చేసి, 346 కిలోల గంజాయి, అక్రమ రవాణకు వినియోగించిన 21 వాహనాలను సీజ్ చేయడంతోపాటు, 155 మం ది నిందితులను అరెస్టు చేసి, రిమాండుకు తర లించామని జిల్లా ఎస్పీ తెలిపారు. గంజాయి నేరాలను తీవ్రంగా పరిగణించి, ఆయా కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయడంతోపాటు, కోర్టు విచారణలో ఉన్న కేసుల్లో ప్రాసిక్యూషను ఎప్ప టికప్పుడు గమనిస్తూ, సాక్ష్యాధారాలను ప్రవేశ పెడుతూ, నిందితులు శిక్షింపబడే విధంగా చర్య లు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జింద ల్ తెలిపారు.

## మామిడి నాగేంద్రను పరామర్శించిన ఎంపిటిసి పసుపులేటి నాగమణి





గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 22: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న గూడెం కొత్త వీధి మండల తెలుగుదేశం పార్టీ మాజీ జనరల్ సెక్రెటరీ మామిడి నాగేంద్ర ను తెలుగుదేశం పార్టీ నాయకురాలు, ప్రస్తుత జీకే వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి నాగేంద్ర యొక్క స్వగ్రామమైన సంకడా పంచాయతీలోని నిమ్మలపాలెం గ్రామానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య వాకబు చేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్దలు, వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ మామిడి చంద్రావును కలసి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మధురైలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

మదురై పెన్ పవర్, జూన్ 22: :డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమిళనాడులో పర్యటన నిమిత్తం మధురై చేరుకున్నారు. మురుగ భక్తర్గళ్ మానాడులో పాల్గొనేందుకు ఆయన వెళ్లారు. ఈ మురుగన్ సదస్సుకు లక్షలాది మంది సుబ్రమణ్య స్వామి భక్తులు విచ్చేయనున్నారు. ఇక్కడికి యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ సైతం రానున్నారు. ఆదివారం మధ్యాహ్నం మధురై విమానాశ్రయంలో పవన్ కళ్యాణ్‌కు బీజేపీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు నైనార్ నాగేంద్రన్, తమిళనాడు అబ్జర్వర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, తమిళనాడు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఈ రోజు సాయంత్రం తిరుపర కుంద్రం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం అమ్మ తిడల్ ప్రాంగణంలో జరగనున్న మానాడులో ముఖ్యఅతిథిగా ప్రసంగించనున్నారు. బీజేపీ తమిళనాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రవర్తి, రాష్ట్ర నాయకులు అమర్ ప్రసాద్ రెడ్డి , మధురై జిల్లా అధ్యక్షులు మారి చక్రవర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ శ్రీనివాసన్, సీనియర్ రాజకీయ నాయకులు రాధాకృష్ణన్ తదితరులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# నాడు యోగాంధ్ర గిన్నిస్ రికార్డు
# నేడు నిరుద్యోగులు రాష్ట్రంగా గిన్నిస్ రికార్డు

- రాష్ట్రంలో కోటికి పైచిలుకు నిరుద్యోగులు యువత
- యోగాంధ్ర పేరుతో ప్రజల దృష్టిని మళ్ళించే యత్నం
- నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ యువతపోరు
- జిల్లా కలెక్టరేట్‌ల ముందు శాంతియుత నిరసనలు
- కలెక్టర్‌లకు డిమాండ్ పత్రాల సమర్పణ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి
- ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు గిన్నిస్ రికార్డు
- యోగాంధ్ర పేరుతో ప్రజల దృష్టిని మళ్ళించే యత్నం
- హామీల అమలుపై చిత్తశుద్ధి ఏదీ?
- నిలదీసిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 22.** :రాష్ట్రంలో యువతకు ఇరవై లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి అంటు వాగ్ధానాలు చేసి, విస్మ రించిన చంద్రబాబు మోసాన్ని ప్రశ్నిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో నిర సనలు నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి, అనకా పల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ వెల్లడించారు. వైయస్ఆర్‌సీపీ విశాఖ నగర పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడు తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద శాంతియుతంగా నిరసనలు తెలిపి, తమ డిమాండ్ పత్రాలను కలెక్టర్‌లకు అందచేస్తారని తెలిపారు. ఏడాది కాలంగా నిరు ద్యోగభృతి అమలు చేయ కుండా, మరోవైపు కొత్త ఉద్యోగాల భర్తీని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వ మెడలు వంచి నిరుద్యోగులకు న్యా యం చేసే వరకు పోరాడ తామని స్పష్టం చేశారు. ఇంకా ఆయనేమ న్నారంటే. రాష్ట్రంలో కోటికి పైచిలుకు నిరుద్యోగులు ఉన్నారు. అయి దేళ్లలో ఇరవై లక్షల మందికి ఉద్యోగాలు కల్పి స్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అప్పటి వరకు నెలకు రూ.3000 చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తానని కూడా హామీ ఇచ్చారు. ఈ ఏడాది కాలంలో ఆయన కల్పించిన ఉద్యోగాలు సున్నా. అలాగే నిరుద్యోగులకు ఇచ్చిన భృతి కూడా సున్నానే. దీనిని ప్రశ్నిస్తూ సోమవారం వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో యువతపోరు పేరుతో వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతున్నాం. పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో యువత పాల్గొని తమ ఆగ్రహాన్ని ఈ ప్రభుత్వానికి అర్థమయ్యేలా చేస్తుంది. ఉద్యోగాల కల్పనపై మాట మార్చిన సీఎం చంద్రబాబు నేడు నిరుద్యోగభృతిని స్కిల్ డెవలప్‌మెంట్‌కు లింక్ చేశామంటున్నారు. అలాగే మహిళలకు ఇచ్చిన హామీని పీ4కి లింక్ చేశాం కాబట్టి దానిని కూడా అమలు చేసేసిన ట్లేనని చంద్రబాబు అడ్డంగా మాట్లాడుతున్నా రు. యోగాంధ్రా పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టారు యోగాతో అందరి ఆరోగ్యం బాగుండా లనే తనపతో కేంద్రం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చింది. ఏపీ ప్రభుత్వం దీనిని రూ.300 కోట్లు ఖర్చు చేసి ఒక భారీ ఈవెంట్ కింద నిర్వహించడం ద్వారా తమ ప్రచార యావను మరోసారి చాటుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజలను, విద్యా ర్థులు, మహిళలను తీవ్రంగా ఇబ్బందుల పాలు చేశారు. ప్రతిసారీ ఇటువంటి ఈవెంట్ తరహా కార్యక్రమాలకు చంద్రబాబు ఎందుకు ఇష్టపడ తారంటే, తీవ్రమైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకేనని ఎవరికైనా అర్థమవు తుంది. గత ఏడాది కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు హామీల అమలుకు ఏ మేరకు చర్యలు తీసుకుంటోంది, ప్రజలకు ఏ రకంగా మేలు చేసేందుకు కృషి చేస్తోందనే దానిపైన వారికి ఆసక్తి లేదు. ఇటువంటి పబ్లిసిటీ ఈవెంట్స్ నిర్వహించడం, గిన్నిస్‌బుక్‌లో ఎక్కామా, దానిని ఎలా ఫోకస్ చేసుకోవాలనే దానిపైనే చంద్రబాబు దృష్టి అంతా. ప్రజలను మోసం చేయడంలో ఆయన ఎప్పుడో గిన్నీస్ రికార్డ్స్‌ను సొంతం చేసుకున్నారు. ఆయన మీద ఉన్న అనేక కేసుల్లో స్టేలు తెచ్చుకుని, విచారణను అడ్డుకుంటున్నందుకు గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించారు. ఏడాది కాలంలో ఏకంగా రూ.1.59 లక్ష కోట్లు అప్పులు చేసినందుకు చంద్రబాబుకు గిన్నీస్ రికార్డ్ ఇవ్వాలి. ఈ రాష్ట్రంలో సూపర్ సిక్స్ అమలును అటకెక్కిం చేశారు. ఏ ఒక్క పథకాన్నీ పూర్తిగా అమలు చేయకుండా మోసం చేస్తున్నారు. చివరికి తల్లికి వందనం పథకాన్ని కూడా ఇదే తరహాలో అరకొరగా అమలు చేసి, చేతులు దులిపేసు కున్నారు. అన్ని పథకాలను అమలుచేసేశాం, ఎవరైనా దీనిపై మాట్లాడితే వారి నాలుక మందం అంటూ చంద్రబాబు మండిపడుతు న్నారు. యోగాంధ్ర సందర్భంగా తూర్పుకు తిరిగి దణ్ణం పెట్టాలని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇది హామీల కోసం అడుగు తున్న వారికి కూడా వర్తిస్తుంది. ఉత్తరాంధ్రకు ఏడాది కాలంగా ఏం చేశారుఉత్తరాంధ్రకు ఈ ఏడాది కాలంలో చంద్రబాబు చేసిన మేలు ఏమిటో చెప్పాలి. ప్రతిసారీ ఏదో ఒక ఈవెంట్‌కు విశాఖను కేంద్రంగా చేసుకుని, ఆర్భాటం చేయ డం తప్ప. ఒకవైపు స్టీల్‌ప్లాంట్ పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ వైపు నడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోదు. కార్మికులు ఆందోళనలు చేస్తుంటే, పోలీసులతో వారిని బెదిరించారు. ప్లాంట్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు రూ.వేల కోట్లు బకాయిలు పెట్టారు. రాష్ట్రానికి సంబంధించి ప్రయోజనాలను పూర్తి విస్మరించడం వల్లే ప్రజలు ఏడాదిలోనే విసిగిపోయారు. అందుకే ప్రతిపక్ష నేత వైయస్ జగన్ పర్యటనలకు పెద్ద ఎత్తున అభిమానంతో మద్దతు పలుకుతు న్నారు. దీనిని కూడా ఓర్వలేక ఆయన పర్యట నలను పూర్తిగా అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు.

# సింగయ్య మరణంపై 'ఎల్లో గ్యాంగ్' కుట్ర రాజకీయం

**గుంటూరు: పెన్ పవర్, జూన్ 22.** సింగయ్య రోడ్డు ప్రమాదంపై టీడీపీ కుట్ర రాజకీయానికి తెర తీసింది. వైయస్ జగన్‌పై టీడీపీ, ఎల్లో మీడియా దుష్ప్రచారానికి ఒడిగట్టాయి. సింగయ్య మరణాన్ని వివాదం చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. వైయస్ జగన్ వాహనం ఢీ కొనలేదని ప్రమాదం జరిగిన వెంటనే గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ ప్రకటించారు. 18వ తేదీన 1:20 గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ చీలి సింగయ్య మృతిపై మీడియా సమావేశం నిర్వహించారు.

ఏటుకూరు ఆంజనేయ స్వామి బొమ్మ దగ్గర ఒక యాక్సిడెంట్ జరిగిందని.. మాజీ సీఎం కాన్వాయ్ వెళ్తున్నప్పుడు దాని ముందున్న అడ్వాన్స్ వెహికల్ ఢీ కొట్టినట్లు చెప్పిన ఎస్పీ.. %ూ్రా 26 జజు% 0001 టాటా సఫారీ తగిలినట్లు స్పష్టం చేశారు. అయితే, ఎస్పీ చెప్పిన నాలుగు రోజులు తర్వాత కుట్రకు తెరలేపిన టీడీపీ, ఎల్లో మీడియా.. వైయస్ జగన్ వ్యక్తిత్వ హననం చేసేలా తప్పుడు ప్రచారం మొదలుపెట్టాయి.

సింగయ్య మృతిపై తప్పుడు ఫిర్యాదుకు కుటుంబ సభ్యులపై టీడీపీ నేతలు ఒత్తిడి తీసుకొచ్చారు. సింగయ్య కుటుంబం ఒప్పుకోకపోవడంతో ఎల్లో గ్యాంగ్ తప్పుడు ప్రచారం చేస్తోంది. వైయస్ జగన్ వాహనం ఢీ కొనలేదని ఎస్పీ సతీష్ అధికారికంగా ప్రకటించారు. అయినా వైయస్ జగన్‌పై టీడీపీ, ఎల్లో మీడియా బురదచల్లుతోంది.

# సింగయ్య మరణంపై ఎల్లో మీడియా క్షుద్ర రాజకీయాలు

**గుంటూరు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం**

**గుంటూరు క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**వైయస్ జగన్ కాన్వాయి వాహనం వల్లే మృతి అంటూ తప్పుడు ప్రచారం**

**ప్రైవేటు వాహనం ఢీకొట్టిందని ఎస్పీ స్వయంగా చెప్పారు**

**అయినా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఎల్లో మీడియా విషపు రాతలు**

**మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం**

**గుంటూరు: పెన్ పవర్, జూన్ 22.** రాష్ట్రంలో ఆంధ్రజ్యోతి, ఈనాడు సంస్థలు ప్రజలకు వాస్తవాలను చెప్పడానికి బదులు చంద్రబాబుకు దాసోహమై నిత్యం తన అబద్దపు రాతలతో వైయస్ జగన్ వ్యక్తిత్వహననమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. గుంటూరు క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ..వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో సింగయ్య అనే అభిమాని చనిపోతే, ఆ మరణంపై ఏ మాత్రం మానవత్వం లేకుండా ఎల్లో మీడియా క్షుద్రరాతలతో వైయస్ఆర్‌సీపీపై విషం చిమ్ముతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ జగన్ పర్యటనలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక తప్పుడు కేసులతో ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో వున్న కూటమి ప్రభుత్వ కుట్రలకు ఎల్లో మీడియా కూడా భాగస్వామిగా మారిందని ధ్వజమెత్తారు.

ఇంకా ఆయనేమన్నారంటే.

వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటన సందర్భంగా దురదృష్టవశాత్తు వెంగళాయపాలేనికి చెందిన సింగయ్య అనే వ్యక్తి యాక్సిడెంట్ లో చనిపోగా, సత్తెనపల్లిలో జయవర్ధన్‌రెడ్డి అనే యువకుడు వడదెబ్బ కారణంగా గుండెపోటుకు గురై మృతిచెందారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వాహనం కానీ, ఆయన కాన్వాయ్ వాహనాలు కానీ సింగయ్యను ఢీకొట్టలేదని ఎస్పీ స్వయంగా వెల్లడించారు. కాన్వాయ్‌కి ముందు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఆయన ప్రమాదానికి గురైనట్టు ఎస్పీ ధ్రువీకరించారు. దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదాన్ని కూడా రాజకీయం చేయాలని కూటమి ప్రభుత్వం చూస్తోంది. వైయస్ జగన్ పర్యటన కోసం సింగయ్యతోపాటు మరో 40 మందిని మా పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి బాలసాని కిరణ్ కుమార్ తీసుకొచ్చినట్టుగా రాసిన స్టేట్‌మెంట్ మీద సంతకం పెట్టమని సింగయ్య మృతదేహానికి పోస్టుమార్టం సమయంలో ఆయన భార్యను పోలీసులు ఒత్తిడి చేశారు. పోలీసులు రాసి తీసుకొచ్చిన తప్పుడు స్టేట్‌మెంట్ పై ఆ సమయంలో అక్కడే ఉన్న పార్టీ నాయకులమంతా అడ్డం తిరగడంతో పోలీసులు సింగయ్య భార్య, ఆమె బంధువులు ఇచ్చిన స్టేట్‌మెంట్ రికార్డు చేసుకుని వెళ్లిపోయారు. లేదంటే దీన్ని హత్యకేసుగా చిత్రీకరించి ఎవరో ఒకర్ని ఇరికించాలన్న కుట్ర అప్పుడే జరిగింది.

**వైయస్ జగన్‌ని ఇబ్బంది పెట్టాలన్నదే వారి లక్ష్యం**

రాష్ట్రంలో ఏ మూలన ఏ సంఘటన జరిగినా పోలీసుల కన్నా ముందే ఈనాడు, ఆంధ్రజ్యోతి దర్యాప్తు చేసి రిపోర్టును ప్రింట్ చేస్తున్నాయి. వైయస్ జగన్ వ్యక్తిత్వ హననమే ఎజెండాగా ఈ రెండు పత్రికలు ఏ చిన్న సంఘటన జరిగినా దానిని చిలువలు వలవులుగా చేసి మా నాయకునికి నేరాన్ని ఆపాదించే కుట్రలు చేస్తున్నారు. సింగయ్య మరణం ప్రమాదవశాత్తు జరిగిందని అందరికీ తెలిసిన సత్యం. చంద్రబాబు పర్యటనల్లోనూ చాలాసార్లు ఇలాంటి సంఘటనలు జరిగాయి. తొక్కిసలాటల్లో కూడా అమాయకులు బలయ్యారు. ఈ వాస్తవాలను పక్కనపెట్టి ఈనాడు, ఆంధ్రజ్యోతి వక్రీకరించి తప్పుడు కథనాలు రాస్తున్నారు. 'జగన్ వాహనానికి సింగయ్య బలి', 'సింగయ్యను బలి తీసుకున్న జగన్ వాహనం' అంటూ ఈ రెండు పత్రికలు ప్రమాదాన్ని హత్యగా చూపించాలని క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారు. తన వాహనమే కాదు, ఆయన కళ్లముందు ఏదైనా ప్రమాదం జరిగినా వారిని ఆస్పత్రి చేర్చేవరకు ఆయన ఊరుకోరు. అలాంటిది జగనే స్వయంగా కారేసుకెళ్లి సింగయ్యను గుద్ది చంపాడు అన్నంతలా దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరికో ప్రమాదం జరిగితేనే తట్టుకోలేని జగన్, మా కార్యకర్త సింగయ్య చనిపోతే ఎలా వదిలేస్తారనుకున్నారు? ఆయన కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా నిలిచింది. ఇప్పటికే వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 లక్షల చెక్కును పార్టీ తరపున వారి కుటుంబానికి అందజేయడం కూడా జరిగింది.

**చనిపోయిన వ్యక్తుల గురించి నీచంగా రాస్తున్నారు**

వైయస్ జగన్ పర్యటన విజయవంతం కావడంతో ఓర్వలేక క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారు. వైయస్ జగన్ ఎప్పటికీ బయటకు రావొద్దనే లక్ష్యంతో ప్రభుత్వం తప్పుడు కథనాలు రాయించి, తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సత్తెనపల్లి పర్యటన విజయవంతం కావడంతో దాని మీద ఇప్పటికే మా నాయకులు గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మీద కేసులు పెట్టారు. నాకు కూడా నిన్న రాత్రి నోటీసులు ఇచ్చి వెళ్లారు. చంద్రబాబుని జైల్లో పెట్టామనే కక్షతో ఇప్పుడు వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులందర్నీ లోకేష్ జైళ్లకు పంపుతున్నాడు. ఎన్ని ఇబ్బందులైనా ఎదుర్కోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. వెనకడుగు వేసే ప్రసక్తే ఉండదు.

## సిల్వర్ మొక్కలతో రైతులకు బంగారు భవిష్యత్తు.

గోపినాయక సూరిబాబు, శెట్టి శంకర్.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 22:**-చింతపల్లి మండలంలో గల కొత్తపాలెం పంచాయతీకి చెందిన కడశిల్ప, బురిసింగి, దేగలపాలెం, మామిడిపల్లి, మూలగొంది గ్రామాలకు పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ, వారు ఉచితంగా రైతులకు సిల్వర్ మొక్కలు పంపిణీ కార్యక్రమాలు ఒక పండుగ వాతావరణం నెలకొంది. నిన్నటి వరకు ఆందోళనలో ఉన్న అన్నదాతల ముఖాల్లో పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయంతో రైతుల ముఖంలో నవ్వులు వెల్లివిరుస్తున్నాయి. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం, భూమికి నవశక్తిని అందించాలనే విశాల దృక్పథంతో, ఈ సంస్థ రైతులకు ఉచితంగా సిల్వర్ మొక్కలను పంపిణీ చేసి, వారి జీవితాల్లో సరికొత్త ఆశలు చిగురింపజేసింది.

ఈ మహత్తర కార్యక్రమం కేవలం మొక్కల పంపిణీ మాత్రమే కాదు, రైతుల భవిష్యత్తుకు వేసిన బలమైన పునాది. క్లస్టర్ సమన్వయకర్తలు గోపినాయక సూరిబాబు, శెట్టి శంకర్, ఈ కృషిలో కీలక పాత్ర పోషించారు. సిల్వర్ మొక్కల వల్ల కలిగే దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలను, అవి భూసారాన్ని ఎలా పెంపొందిస్తాయో రైతులకు వివరంగా వివరించారు. ఈ మొక్కలు కేవలం ఆదాయ వనరులే కాకుండా, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, స్వచ్ఛమైన గాలిని అందించడంలో కీలకమని వారు స్పష్టం చేశారు. ఇవి మీ పొలంలో పచ్చని బంగారు గనుల వంటివి, అని వారు పేర్కొనడం విశేషం. పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ సంస్థ పర్యావరణ పరిరక్షణ పట్ల, రైతుల ఆర్థికాభివృద్ధి పట్ల తమ నిబద్ధతను మరోసారి చాటుకుంది. సంస్థ చూపిన ఈ అసాధారణ ఉదారత పట్ల రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది మాకు ఊహించని వరం. ఈ మొక్కలు మా భవిష్యత్తుకు భరోసా ఇస్తాయి, అని రైతులు ఆనందంగా పలికారు.

పీఎన్‌పీ ఆగ్రో ఫారెస్ట్రీ వంటి సంస్థలు చేస్తున్న ఈ కృషి నిజంగా ప్రశంసనీయం. ఇది కేవలం మొక్కల పంపిణీ కాదు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోస్తూ, పచ్చని, సుసంపన్నమైన సమాజాన్ని నిర్మించే దిశగా వేసిన విప్లవాత్మక అడుగు. మరిన్ని సంస్థలు ఇలాంటి స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, ఆదినారాయణ, జగన్నాథం, రైతులు పాల్గొన్నారు.

## అలుపున కనక రెడ్డి దంపతులకు సత్కారం!

- మరోసారి వైసీపీ 35వ వార్డు అధ్యక్షుడిగా నియామకం పట్ల అభినందనలు
- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే "వాసుపల్లి"





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 22** :వైఎస్ఆర్సిపి 35వ వార్డు అధ్యక్షుడిగా మరో సారి నియమతులైన అలుపున కనక రెడ్డికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అభినందనలు తెలిపారు. విశాఖ సౌత్ పబ్లిక్ వింగ్ సెల్ అధ్య క్షులు జీరుసూర్యనారాయణ, ( సుధా) వినోద్, దుర్గాప్రసాద్ అలుపున కనక రెడ్డి అభినందన సభకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై దంపతులకు గజమాలవేసి సత్కరించి అనంతరం భారీ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో కష్టపడి పనిచేసిన మంచి నాయకులు నూతన అధ్యక్ష లుగా నియమితులయ్యారన్నారు. వీరంతా ప్రజల పక్షాన పోరాడుతూ వైయస్సార్సీపీకి అండగా నిలబడే మంచి నాయకత్వ లక్షణాలు న్నవారని కొనియాడారు. దక్షిణంలో వైయస్సా ర్సీపి జెండా తప్పకుండా ఎగరవేస్తామని, కూటమి అబద్దాల హామీలు, అరాచక పాలనపై ప్రజల పక్షాన నిలబడతామని వాసుపల్లి గణేష్కుమార్ తెలిపారు. అనంతరం వార్డు నాయకులు, కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేసిన విశాఖ సౌత్ పబ్లిక్ వింగ్ సెల్ అధ్యక్షులు జీరుసూర్యనారాయణ( సుధా) వినోద్, దుర్గాప్ర సాద్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సిటీ సెక్రెటరీ అబ్బిరెడ్డి ఆది విష్ణు రెడ్డి, విశాఖ సౌత్ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు సువార్త రాజు, విశాఖ సౌత్ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మల్ల బుజ్జి, ఎర్నమ్మ తల్లి గుడి చైర్మన్ లండా రమణ, లింగం శ్రీను, విశాఖ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ససపాల రవీందర్, కర్రీ రాము, గంగాధర్, బత్తులరాము, పుష్ప, పి రమణమ్మ, కసకమ్మ, యాళ్ల రమణమ్మ, రమ్య,నిర్మల, సూర్యుడమ్మ, రవికుమార్.నాగిరెడ్డి.బప్పి.లండసుధా.ప్రేమ్ కుమార్, సగేష్, పెద్ద మూర్తి, అలుపన చక్రధర్ రెడ్డి, పిట్ట శ్రీనివాస్ రెడ్డి , అలుపన సంతోష్, పెద్ద రమణ,శేఖర్, లక్ష్మణరావు, ఈశ్వర్ రావు,మాలి బాబు, సత్తి రాజ్ , దాసు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై సమీక్షకు రంగం సిద్ధం

**పెన్ పవర్, జూన్ 22.** టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన తొలి ఏడాది పాలనను సమీక్షించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. జూన్ 23న అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న సమీక్షా సమావేశం కీలకంగా ఉండనుంది.

ఈ సమావేశంలో పాలనపరమైన ప్రగతి, అమలైన సంక్షేమ కార్యక్రమాలు, శాఖల పరిధిలో చేపట్టిన చర్యలు, భవిష్యత్ లక్ష్యాలపై మంత్రిమండలి సభ్యులు, ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించనున్నారు. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తేదీ అయిన జూన్ 12న ఈ సమీక్షా కార్యక్రమం జరగాల్సి ఉండగా, అహ్మదాబాద్ సమీపంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో అది వాయిదా వేయాల్సి వచ్చింది.

తాజాగా నిర్ణయించిన తేదీపై సమావేశం నిర్వహించి, తొలి ఏడాదిలో తీసుకున్న కీలక నిర్ణయాలు, సాధించిన పురోగతి, పాలనా మార్పులను ప్రభుత్వం విశ్లేషించనుంది. ఈ సమీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శాఖల ప్రధానులు, ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులు, శాసనసభ, పార్లమెంట్ సభ్యులు హాజరవుతారు. మొదటి ఏడాదిలో చేసిన పనులను సమీక్షించడంతోపాటు, రెండవ ఏడాది కార్యాచరణ, ఆచరణలో పెట్టాల్సిన ప్రణాళికలపై చర్చ సాగనుంది.

అటు నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి లక్ష్యాలను ఎలా చేరుకోవాలి, ప్రజల ఆశలను ఎలా నెరవేర్చాలి అనే దానిపై చర్చకు అవకాశం ఉంది. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం, పాలనా విపరిణామాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం బహుముఖ అభివృద్ధిపై దృష్టి పెట్టింది. దీర్ఘకాలిక లక్ష్యాల కింద 'స్వర్ణాంధ్ర ఏ2047' పథకం రూపకల్పన జరిగింది. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం పెట్టుబడుల రాక, పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగావకాశాల కల్పన వంటి కీలక అంశాలపై వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు మంత్రుల సమక్షంలో విందులో పాల్గొననున్నారు.

# తెలంగాణ తొలితరం వైతాళికులు

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ రాజ్యంలో తొలి తరం నాయకులు విద్యా, సాంస్కృతిక అభివృద్ధి కోసం కృషి చేశారు. పాఠశాలలు, సామాజిక సంస్థలు, పత్రికలు, రచనల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడానికి ప్రయత్నించారు. వీరిలో కేశవరావు కొరాట్కర్, సురవరం ప్రతాపరెడ్డి, మందముల నరసింగరావు, మాడపాటి హనుమంతరావు తదితరులు అగ్రభాగాన ఉంటారు.



**కేశవరావు కొరాట్కర్**

1867లో మహారాష్ట్రలోని పర్భణి జిల్లాలో జన్మించిన కేశవరావు కొరాట్కర్ గుల్బర్గా నుంచి న్యాయవాద వృత్తిని ప్రారంభించాడు. ఈయన ఆర్య సమాజ కార్యకలాపాల్లో కీలక పాత్ర పోషించాడు. 1907లో వివేకవర్ధిని పాఠశాలను వామన్‌రావు నాయక్, గణపతి హార్దికర్‌తో కలిసి ఏర్పాటు చేశాడు. 1915లో వామన్‌రావు నాయక్‌తో కలిసి హైదరాబాద్ సోషల్ సర్వీస్ లీగ్‌ను స్థాపించాడు.

1918లో స్థాపించిన హైదరాబాద్ స్టేట్ రీఫార్మ్స్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా పనిచేశాడు. 1920లో హైదరాబాద్‌లో మరాఠీ లైబ్రరీని ఏర్పాటు చేశాడు. సర్? అలీ ఇమామ్ దివాన్‌గా ఉన్న సమయంలో కేశవరావు కొరాట్కర్ హైదరాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఈయన మరణానంతరం హైదరాబాద్?లోని నారాయణగూడలో 1940, జులై 29న కేశవ మెమోరియల్? అనే విద్యా సంస్థను స్థాపించారు.

**సురవరం ప్రతాపరెడ్డి**

తెలంగాణ తొలి తరం వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి. బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలంగాణ రాజకీయ, సాంఘిక చైతన్యానికి ప్రతీక. 1896, మే 28న బోరవెల్లి గ్రామంలో రంగమ్మ, నారాయణరెడ్డి అనే దంపతులకు జన్మించాడు. స్వస్థలం గద్వాల జిల్లా అలంపూర్? తాలుకాలోని ఇటికాలపాడు. ఈయన రచించిన రామాయణ రహస్యాలు సురవరం ప్రతాపరెడ్డి గ్రంథావలోకన దక్షకూ ఆలోచనా శక్తికి, పరిశోధనా పాటవానికి నిదర్శనం. ఈయన కథా రచన తలమానికం నిరీక్ష అనే కథ. ఈయన రచించిన వింత విడాకులు అనే కథలో తెలంగాణ సామాజిక వాతావరణం కళ్లముందు కదలాడుతుంది.

వయోజన విద్య కోసం యవజన విజ్ఞానం అనే గ్రంథాన్ని రచించాడు. సురవరం ప్రతాపరెడ్డి రచించిన ఆంధ్రుల సాంఘిక చరిత్రకు 1955లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి పొందిన తొలి తెలుగు రచయిత సురవరం ప్రతాపరెడ్డి. ఇతను విజ్ఞాన వర్ధిని పరిషత్తును స్థాపించి ఎందరో రచయితలను, పరిశోధకులను తీర్చిదిద్దాడు. ఈయన 1926, మే 10న గోల్కొండ పత్రిక (అర్ధ వార పత్రిక)ను స్థాపించారు.

ఇది బుధ, శనివారాల్లో వెలువడేది. తెలంగాణలో కవులు లేరన్న ఆంధ్ర ప్రాంతానికి చెందిన ముడుంబై వెంకటాచార్యులు ఒక పుస్తకం మీద 1934లో గోల్కొండ పత్రికలో సమీక్ష రాస్తూ నిజాం రాజ్యంలో తెలుగు కవులు పూజ్యం అని వ్యాఖ్య చేశారు. దీనికి బదులుగా గోల్కొండ కవుల సంచికలో 354 కవుల రచనలతో సురవరం ముద్రించాడు. 1943లో ఆంధ్ర సారస్వత పరిషత్? స్థాపనకు విశేష కృషి చేశారు. సుజాత పత్రిక సంపాదకుడిగా కూడా పనిచేశారు.

**మందముల సరసింగరావు**

1896, మార్చి 17న ప్రస్తుత రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జన్మించాడు. తలకొండపల్లి మండలానికి చెందినవాడు. 1916లో తన మిత్రులతో కలిసి వామన్ నాయక్?? అధ్యక్షతన యంగ్? మెన్? యూనియన్?ను స్థాపించాడు. 1912లో ఆంధ్ర జన సంఘాన్ని స్థాపించిన వారిలో ఈయన ఒకరు. 1927లో రయ్యత్? అనే ఉర్దూ పత్రికను స్థాపించి సంపాదక బాధ్యతలు చేపట్టాడు. నిజాంను విమర్శించినందుకు ఈ పత్రికను నిషేధించారు. ఆ తర్వాత 1931లో దీనిని దినపత్రికగా ప్రారంభించారు.

1937లో జరిగిన నిజామాబాద్? ఆంధ్ర మహాసభకు అధ్యక్షత వహించాడు. 1938-%-%42 మధ్యకాలంలో నిజాం లెజిస్లేటివ్? కౌన్సిల్? సభ్యులుగా ఉన్నాడు. 1952లో కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున హైదరాబాద్? శాసనసభకు ఎన్నికయ్యారు. 1954లో ల్యాండ్? కమిషన్? చైర్మన్?గా వ్యవహరించారు. మహాత్ముడి నిర్మాణ కార్యకలాపాలపై ఎక్కువ ఆసక్తితో భారత సేవక్? సమాజ్? స్థాపించి దానికి అధ్యక్షుడు అయ్యాడు. 1957-%-%62 మధ్యకాలంలో రాష్ట్ర మంత్రివర్గంలో పనిచేశాడు. నిజాం కాలంలో దుష్పరిపాలనను వర్ణిస్తూ 50 సంవత్సరాల హైదరాబాద్? అనే గ్రంథాన్ని స్వీయ చరిత్రగా వర్ణించాడు.

మాడపాటి హనుమంతరావు

తెలంగాణ సంస్కృతీ వికాసానికి ఆద్యుడు మాడపాటి హనుమంతరావు. 1885, జనవరి 22న కృష్ణా జిల్లాలోని నందిగామ తాలుకా పొక్కనూర్?లో జన్మించారు. ఈయన బిరుదులు ఆంధ్ర పితామహుడు, సహకార రత్న. 1914-%-%15 మధ్యకాలంలో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయానికి కార్యదర్శిగా పనిచేశాడు. 1928లో నారాయణగూడలో ఆంధ్ర బాలికోన్నత పాఠశాలను స్థాపించారు. తెలుగు మాధ్యమాన్ని బోధనా భాషగా నిర్వహించారు. 1921, నవంబర్? 12న హైదరాబాద్?లోని వివేకవర్ధిని ఉన్నత పాఠశాల సభా మందిరంలో హిందూ సంఘ సంస్కరణ సభ జరిగింది. ఈ సమావేశానికి పుణె మహిళా విశ్వవిద్యాలయం స్థాపకుడు దొండేపంత్? కార్వే అధ్యక్షత వహించారు. ఇందులో మరాఠీ, కన్నడ భాషల్లో మాట్లాడాలని, తెలుగులో ప్రసంగించరాదని హేళన చేశారు. దీంతో 1921, నవంబర్ 12న మాడపాటి నిజాం రాష్ట్ర ఆంధ్రజన సంఘాన్ని స్థాపించాడు. దీనికి కార్యదర్శిగా వ్యవహరించారు. తెలంగాణ విమోచన చరిత్రను మాడపాటి తెలంగాణలో ఆంధ్రోద్యమం (1950) గ్రంథంగా రచించారు. భారత ప్రభుత్వం మాడపాటి హనుమంతరావును 1955లో పద్మవిభూషణ్? అవార్డుతో సత్కరించింది. ఈ అవార్డు పొందిన తెలుగు వ్యక్తిగా గుర్తింపు పొందాడు.

# వారాహి నవరాత్రిళ్లు 2025: జూన్ 26 నుంచి 9 రోజులు అమ్మవారిని పూజిస్తే ...నరఘోష పోతుంది..!

హైదరాబాద్ పెన్ పవర్: హిందువులు దీర్ఘకాలంగా సమస్యలతో ఇబ్బంది పడుచున్నప్పుడు.. పండితులను సంప్రదిస్తారు. ఏ వ్యక్తికైనా జీవితములో ఎదుగుతున్నప్పుడు దృష్టి దోషము కలుగుతుందని నమ్ముతుంటారు . అలాంటి దృష్టి దోషాలు, దిష్టి దోషాలు, నరఘోష, మానసిక వ్యాధులు, సమస్యలు పిశాచ పీడా భయాందోళనలు వంటివి తొలగడానికి వారాహిమాత పూజ చాలా విశేషమైనదని పండితులు చెబుతున్నారు. వారాహి నవరాత్రి ఉత్సవాల సమయంలో అమ్మవారిని పూజిస్తే నరఘోష తొలగుతుంది. ప్రతి ఏడాది ఆషాఢ శుద్ధ పాడ్యమి నుంచి నవమి దాకా తొమ్మిది రోజులు పాటు వారాహి నవరాత్రులు జరుపుకోవాలి. ఈ ఏడాది జూన్ 26 నుంచి జూలై 4 వరకు వచ్చాయి. చాలా మంది భక్తులు వారి కోరికలు నెరవేరాలని, కష్టాలు తొలగిపోవాలని నిష్ఠగా వారాహి నవరాత్రులను జరుపుతారు.



**వారాహి మాత పూజ ఫలితం ఇదే..!**

వారాహి నవరాత్రుల సమయంలో పూజలు చేసి, ఈ ఉత్సవాల్లో పాల్గొనడం వలన ఐశ్వర్యం కలుగుతుంది, శుభం కలుగుతుంది. ఆధ్యాత్మిక అభివృద్ధికి, శుద్ధికరణకు కూడా ఇది మంచి సమయం.

వారాహి మాత భక్తులు ఈ పండుగ సమయంలో ఉపవాసం చేస్తూ, నిష్ఠగా పూజలు చేస్తారు.

దిష్టి దోషాలు, దృష్టి దోషాలు, నరఘోష, మానసిక సమస్యలు, అయాసం, ఆందోళనలను తొలగించడానికి వారాహి మాతకు పూజ చేయడం మంచిది.


అలాగే వారాహి మాతను ఆరాధించడం వలన గుర్తింపును పొందవచ్చు. అనుకున్న పనులు పూర్తవుతాయి. సత్ఫలితాలను కూడా పొందవచ్చు.

**అమ్మవారికి ఎలా పూజ చేయాలి?**

వారాహి నవరాత్రులను సాధారణంగా మన ప్రాంతాలలో జరపరు. చాలా మంది ఇళ్లల్లో అమ్మవారి చిత్రపటాన్ని కూడా పెట్టరు. అయినా సరే అమ్మవారికి ఈ నవరాత్రుల సమయంలో పూజ చెయ్యచ్చు. అందులో తప్పు లేదు. పూజ చేసేటప్పుడు చిన్న ఫోటోని పెట్టి, ఎర్రటి పూలను సమర్పించి, అష్టోత్తరం చదువుకుని పూజ చేసుకోవాలి.

దీపం, దూపం, అష్టోత్తరం, నైవేద్యం, హారతితో పూజను పూర్తి చేయాలి. సులభంగా పూజ చేసినా అమ్మవారికి ఏదైనా ప్రసాదాన్ని నివేదన చేయాలి. అమ్మవారు ఉగ్ర స్వరూపిణి కనుక పానకం, వడపప్పు తప్పక పెట్టండి. పులగం, పాయసం ఇలా ఎవరికి నచ్చినట్టు వాళ్లు పెడతారు. పండ్లు కూడా నైవేద్యంగా సమర్పించాలి. సులభంగా, మంచి రోజులు కావడంతో, అమ్మవారికి పూజ చేసుకుని నివేదన చేయవచ్చు. ప్రాణ ప్రతిష్ఠ చేయకుండా పైన చెప్పినట్లుగా పూజ చేయొచ్చు. నవరాత్రులు పూర్తయిన తర్వాత తొమ్మిదో రోజు గానీ, పదో రోజు గానీ అమ్మవారి చిత్రపటాన్ని పైన పెట్టేసుకోవచ్చు. మళ్ళీ ఎప్పుడైనా పూజ చేసేటప్పుడు ఆ పటాన్ని వాడుకోవచ్చని పండితులు చెబుతున్నారు.

# తులం బంగారం ధర లక్ష దాటింది.. అయినా తగ్గని బంగారం కొనుగోళ్లు.. మెయిన్ రీజన్ ఇదే..!



హైదరాబాద్ పెన్ పవర్: రికార్డు ధరలు ఉన్నప్పటికీ, కిందటి ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో బంగారం డిమాండ్ 782 టన్నులకు చేరింది. కరోనా ముందుస్థాయి యావరేజ్ కంటే 15 శాతం ఎక్కువగా ఉంది. నగలకు డిమాండ్ కాస్త తగ్గినప్పటికీ, బంగారం బార్స్, కాయిన్లలో పెట్టుబడులు పెరిగాయి. కిందటి ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ఇన్వెస్టర్లు వీటిలో చేసిన పెట్టుబడుల విలువ ఏడాది లెక్కన 25 శాతం పెరిగింది. 2024 మధ్యలో కస్టమ్స్ డ్యూటీని ప్రభుత్వం 15శాతం నుంచి 6 శాతానికి తగ్గించడం దీనికి సపోర్ట్ చేసింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బంగారం డిమాండ్ 725 టన్నుల దగ్గర ఉంటుందని యూబీఎస్ అంచనా వేస్తోంది. 2026%-%27 లో గృహ వినియోగం నిలకడగా ఉంటుందని, ఫలితంగా గోల్డ్ డిమాండ్ 800 టన్నులకు చేరుతుందని లెక్కించింది. ఫిజికల్ సేవింగ్స్, ముఖ్యంగా రియల్ ఎస్టేట్, బంగారంలో ఇన్వెస్ట్‌మెంట్లు పెరగడం ఇందుకు కారణమని తెలిపింది.ఫైనాన్షియల్ కంపెనీ యూబీఎస్ ప్రకారం..

2019%-%20 నుంచి బంగారం ధరలు రెట్టింపు అయ్యాయి. దీనితో భారతీయ గృహ ఆస్తుల విలువ కూడా బాగా పెరిగింది. 2026 నాటికి బంగారం ధర ఔన్స్ (28 గ్రాముల)కు 3,500 డాలర్లకు చేరుతుందని అంచనా. ఇందుకు ట్రేడ్ టెన్షన్స్, ద్రవ్యోల్బణం, జియోపొలిటికల్ రిస్కులు కారణం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇండియాలో బంగారం వాల్యూమ్ డిమాండ్ కాస్త తగ్గినప్పటికీ, ఎక్కువ ధరల వల్ల నెట్ ఇంపోర్ట్స్ విలువ 55%-%60 బిలియన్ డాలర్ల (జీడీపీలో 1.2శాతం)కు చేరుకునే అవకాశం ఉంది.

# నావికాదళంలో చేరిన ఐఎన్ఎస్ అర్నాలా



హైదరాబాద్ పెన్ పవర్: జలాంతర్గామి వ్యతిరేక యుద్ధనౌకల్లో మొదటిది అయిన ఐఎన్ఎస్ అర్నాలా విశాఖపట్టణంలోని నావల్ డాక్ యార్డ్ లో డిఫెన్స్ స్టాఫ్? చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సమక్షంలో భారత నావికాదళం తూర్పు నావల్ కమాండు?లోకి ప్రవేశించింది. ఈ వేడుకకు తూర్పు నావికాదళ కమాండులోని ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్%-%ఇన్%-%చీఫ్? నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నావికాదళ అధికారులు, పూర్వపు అర్నాలా మాజీ కమాండింగ్ అధికారులు, అతిథులు, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ), లార్సెన్స్ అండ్ టూబ్రో షిప్ బిల్డింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు. విస్తృత శ్రేణి జలాంతర్గామి వ్యతిరేక కార్యకలాపాల కోసం రూపొందించిన ఐఎన్ఎస్ అర్నాలా, సబ్ సర్ఫేస్ సర్వైలెన్స్ ఇంటర్ డిక్షన్, సెర్చ్ రెస్క్యూ మిషన్లు, తక్కువ ఇంటెన్సిటీ మారిటైమ్ ఆపరేషన్స్(ఎన్ఐఎంఓ) నిర్వహించడానికి సన్నద్ధమైంది.

77 మీటర్ల పొడవు ఉన్న ఈ యుద్ధనౌక, 1490 టన్నులకు పైగా స్థూల టన్నులతో, డీజిల్ ఇంజిన్ వాటర్ జెట్ కలయికతో నడిచే అతిపెద్ద భారతీయ నావికాదళ యుద్ధనౌక. ఐఎన్ఎస్ అర్నాలా భారతదేశ రక్షణ సామర్థ్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా, స్వదేశీ డిజైన్, ఇంజినీరింగ్, తయారీ విజయాన్ని కూడా హైలైట్ చేస్తుంది. భారతదేశం మరింత స్వావలంబన దిశగా తన సముద్ర ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు, ఐఎన్ఎస్ అర్నాలా జాతీయ బలం, పారిశ్రామిక భాగస్వామ్యం, నావికా నైపుణ్యానికి గర్వ చిహ్నంగా నిలుస్తుంది.

# ఇండియన్స్ జీవన విధానం.. అప్పటికీ.. ఇప్పటికీ తేడా ఇదే..సోషల్ మీడియాలో వైరల్ ..




హైదరాబాద్ పెన్ పవర్: భారతీయుల జీవన విధానంపై సోషల్? మీడియాలో ఓ పోస్ట్? వైరల్? అవుతుంది. 1970లో భారతీయులు జీవనశైలి ఎలా ఉంది.. 2025 లో ఎలా ఉంది.. అప్పటికి .. ఇప్పటికి తేడా ఏంటి.. ప్రజల ఆలోచనలు అప్పుడెలా ఉన్నాయి.. ఇప్పుడెలా ఉన్నాయి.. అనే విషయాలు సోషల్? మీడియాలో హల్ చల్? చేస్తున్నాయి. భారతీయుల జీవన విధానం రోజు రోజు రోజుకు మారుతుంది. అలాటే మధ్య తరగతి ప్రజల జీవన విధానంలో చాలా మార్పులు కనపడుతున్నాయి. 1970 వ సంవత్సరానికి... ఈ ఏడాది ( 2025) జీవితం ఎలా మారిపోయింది.. అప్పటికి .. ఇప్పటికి పరిస్థితులు ఎంత భిన్నంగా ఉన్నాయి.. మొదలగు విషయాల గురించి ప్రొఫెషనల్ హిమాన్షు కల్రా చేసిన లింక్డ్ఇన్ పోస్ట్ సోషల్? మీడియాలో వైరల్ అయింది. 1970 నాటి లైఫ్? స్టైల్?.. ఆర్థికంగా పెరుగుదల... మనశ్శాంతి మొదలగు విషయాల గురించి పోస్ట్? చేశారు. సోషల్? మీడియాలో వైరల్? అవుతున్న పోస్ట్? వివరాల ప్రకారం అప్పుడు ప్రజల జీవన విధానం చాలా సరళంగా ఉండేదని.... డిగ్రీ అయిన వెంటనే .. ఏదొక ఉద్యోగంలో స్థిరపడేవారు.. డబ్బును సంపాదించేవారు.. పెళ్లి చేసుకొని.. పిల్లలతో సంతోషంగా ఉండేవారు.. కానీ 2025లో, పరిస్థితులు చాలా భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం మధ్య తరగతి ప్రజలు జీవితంలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అప్పుడు చాలా ఈజీగా కళాశాలలో చదువుకునేవారు... కాని ఇప్పుడు కాలేజీలో సీటు రావాలంటే ఎంతో కష్టపడాలి. లక్షలు డొనేషన్లు కట్టాలి.. పెద్ద ఎత్తున రికమండేషన్లు కావాలి. ఎడ్యుకేషన్? లోన్? తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరగాలి... ఎలాకొలా సీటు సంపాదించి డిగ్రీ సాధించామంటే జాబ్? వస్తుందని గ్యారంటీ లేదు. డిగ్రీ అయిన తరువాత టెక్నికల్? కోర్సుల వెంట పడాలి.. అలా జీవితం సగం అయిపోతుంది. అయినా సరే... ఉద్యోగాలు దొరకడం కష్టం. ప్రైవేట్? సంస్థల్లో చేరినా.. క్వాలిఫికేషన్? తగిన జాబ్? రాదు.. జీతాలు సరిపోకపోయినా ద్రవ్యోల్బణం పెరుగుతుంది. ఇంట్లో పెద్దవాళ్ల పోరు భరించలేక పెళ్లి చేసుకుంటారు... పిల్లలను కంటారు. ఇక కుటుంబ ఖర్చుల కోసం భార్యభర్తలు ఇద్దరు ఉరుకుల పరుగుల జీవితం గడుపుతున్నారు. ఇక ఆరోగ్య విషయంలో అప్పుడు ఎంతో మనశ్శాంతిగా జీవించేవారు.. ఏడాదికొకసారి ఫ్యామిలిట్రిప్? తో ఎంజాయి చేసేవారు. కాని ఇప్పుడు.. మనశ్శాంతి లేకుండా నిత్యం బిజీగా గడుపుతున్నారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినా ఉపయోగం లేదని హిమాన్షు తన పోస్ట్?లో స్పష్టం చేశారు.నెటిజన్ల కామెంట్లను ఒకసారి పరిశీలిస్తే... అప్పుడు.. ఇప్పుడు స్థిరత్వం.. ఆలోచన విధానం ఎలా మారిందోనని సొంత కష్టాలను పంచుకున్నారు. ఒకరు అప్పటికీ..... ఇప్పటికీ... జీవనవిధానంలో అతి పెద్ద మార్పు వచ్చిందని రాశారు. ఇంకొకరు 1970 లైఫ్? ఈజ్? అచ్చీవ్? మెంట్?.. 2025 లైఫ్? ఈజ్? స్ట్రగుల్? అండ్? ప్రోబ్లమ్స్?.. కాంపర్?మైజ్? అని చెప్పుకొచ్చారు.

# సీసీఐలో మేనేజర్ పోస్టులు




హైదరాబాద్ పెన్ పవర్: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) మేనేజర్ పోస్టుల భర్తీకి అప్లికేషన్లు కోరుతున్నది. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆఫ్?లైన్ ద్వారా అప్లై చేయవచ్చు.

పోస్టులు: మేనేజర్ 07, డిప్యూటీ మేనేజర్ 06.

ఎలిజిబిలిటీ: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎంబీఏ, ఎంఎంఎస్, పీజీడీఎంలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.

అప్లికేషన్: ఆఫ్??లైన్ ద్వారా. చిరునామా చీఫ్ జనరల్ మేనేజర్(హెచ్ఆర్ డీ), ది కాటన్ కార్పొరేషన్ ఆఫ్? ఇండియా లిమిటెడ్, ఐదో అంతస్తు, కపాస్ భవన్, ప్లాట్ నెం 3ఏ, సెక్టార్%-%10, సీబీడీ బేల్ పూర్, నవీ ముంబయి.

లాస్ట్ డేట్: జులై 16.

సెలెక్షన్ ప్రాసెస్: ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

# హ్యారీ బ్రూక్ ఫిఫ్టీ... 300 మార్కు దాటిన ఇంగ్లాండ్

## ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో మూడో రోజు లంచ్ విరామం
## భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులకు ఆలౌట్
## ప్రస్తుతం ఇంగ్లండ్ 5 వికెట్లకు 327 పరుగులు
## ఇంకా 144 పరుగులు వెనుకంజలో ఆతిథ్య జట్టు
## ఓలీ పోప్ (106) సెంచరీ, హ్యారీ బ్రూక్ (57బి) అర్ధసెంచరీ
## భారత బౌలర్లలో బుమ్రాకు మూడు వికెట్లు



హైదరాబాద్ పెన్ పవర్: లీడ్స్ వేదికగా భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ ఆసక్తికరంగా సాగుతోంది. మూడో రోజైన ఆదివారం లంచ్ విరామ సమయానికి ఇంగ్లండ్ జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ల నష్టానికి 327 పరుగులు చేసింది. దీంతో ఆతిథ్య జట్టు ఇంకా 144 పరుగులు వెనుకంజలో ఉంది. క్రీజులో హ్యారీ బ్రూక్ (57 బ్యాటింగ్‌బీ 77 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్), వికెట్ కీపర్ జేమీ స్మిత్ (29 బ్యాటింగ్‌బీ 45 బంతుల్లో 4 ఫోర్లు) ఉన్నారు.

**ఓలీ పోప్ శతకం... బుమ్రాకు మూడు వికెట్లు**

అంతకుముందు, భారత బౌలర్లు ఆధిపత్యం చెలాయించారు. ముఖ్యంగా జస్ప్రీత్ బుమ్రా (3/67) తన అద్భుతమైన బౌలింగ్‌తో ఇంగ్లండ్ బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ఓపెనర్ జాక్ క్రాలీ (4)ని బుమ్రా త్వరగానే పెవిలియన్ చేర్చగా, మరో ఓపెనర్ బెన్ డకెట్ (62) అర్ధసెంచరీతో రాణించాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన ఓలీ పోప్ (106 పరుగులుబీ 137 బంతుల్లో 14 ఫోర్లు) అద్భుతమైన సెంచరీతో జట్టును ఆదుకున్నాడు. జో రూట్ (28) కూడా బుమ్రా బౌలింగ్‌లోనే కరుణ్ నాయర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. కెప్టెన్ బెన్ స్టోక్స్ (20)ను మహమ్మద్ సిరాజ్ (1/73) అవుట్ చేయగా, ప్రసిధ్ కృష్ణ (1/80) ఓలీ పోప్‌ను పెవిలియన్ పంపాడు.

**భారత్ భారీ స్కోరు**

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌట్ అయింది. భారత ఇన్నింగ్స్‌లో యువ ఆటగాళ్లు యశస్వి జైస్వాల్ (101), కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (147), వికెట్ కీపర్ రిషభ్ పంత్ (134) అద్భుతమైన సెంచరీలతో కదం తొక్కారు. కేఎల్ రాహుల్ (42) కూడా రాణించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోష్ టంగ్ చెరో నాలుగు వికెట్లు పడగొట్టగా, షోయబ్ బషీర్, బ్రైడన్ కార్స్ తలో వికెట్ దక్కించుకున్నారు.

ప్రస్తుతం ఇంగ్లండ్ జట్టు భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా 144 పరుగులు వెనుకబడి ఉంది. లంచ్ విరామం అనంతరం ఆట ఎలా సాగుతుందో చూడాలి.

# బుమ్రాకు ఇతర బౌలర్ల నుంచి మద్దతేది.. ?: మండిపడ్డ రవిశాస్త్రి



హైదరాబాద్ పెన్ పవర్: ఇంగ్లండ్‌తో తొలి టెస్టు లో టీమ్‌ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసే అవకాశాన్ని చేజార్చుకుంది. 471 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మరోవైపు రెండో రోజు ఆటలో టీమ్‌ఇండియా స్టార్ బౌలర్ బుమ్రా మినహా మిగతా బౌలర్లు తేలిపోయారు. అతడు ఒక్కడే మూడు వికెట్లు తీయగా.. మరో ఎండ్ నుంచి మద్దతు కరవైంది. దీంతో బుమ్రాను పలువురు మాజీలు మెచ్చుకుంటూనే.. ఇతర బౌలర ప్రదర్శనపై విమర్శలు గుప్పిస్తున్నారు.టీమ్‌ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి ఈ అంశంపై మాట్లాడుతూ.. సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, శార్దూల్ ఠాకూర్‌లు ఒక్క వికెట్ తీయకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇంగ్లండ్‌లోని పరిస్థితుల్లో ఇతర బౌలర్లు ఇబ్బందిపడ్డారని.. వారు రాణించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు. మరోవైపు మూడు వికెట్లు తీసిన బుమ్రా పనిభారంపై ఆందోళన వ్యక్తం చేశాడు. "సిరీస్ ముందుకు సాగుతున్న కొద్దీ.. బుమ్రా పనిభారంపై నేను ఆందోళన చెందుతున్నాను. ఎందుకంటే అతడు ప్రతి స్పెల్‌లోనూ వికెట్లు తీసే వ్యక్తి. ఇతర బౌలర్ల నుంచి అతడికి సహకారం అవసరం" అని శాస్త్రి ఓ క్రీడా ఛానల్‌తో మాట్లాడుతూ అన్నాడు.ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ నాసర్ హుస్సేన్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. "టీమ్‌ఇండియాలోని ఇతర బౌలర్లతో బుమ్రాను పోల్చి చూస్తే.. ఆ తేడా స్పష్టంగా కనిపిస్తోంది అతడు అసాధారణమైన బౌలర్. క్యాచ్‌లు నేలపాలు చేయకపోతే అతడికి మరిన్ని వికెట్లు దక్కేవి. అయితే.. ఆట ఇప్పుడే మొదలైంది. ఇతర బౌలర్లు కూడా సిరీస్‌లో ప్రభావం చూపిస్తారు" అని నాసర్ పేర్కొన్నాడు.

**క్యాచ్‌లు వదిలేయడంపై..**

ఇక మ్యాచ్‌లో క్యాచ్‌లు జారవిడవడంపై మాజీ దిగ్గజం సునీల్ గావస్కర్ మండిపడ్డాడు. యశస్వి జైస్వాల్ మంచి ఫీల్డరే కానీ.. క్యాచ్‌లు జారవిడవడం చాలా నిరాశపరిచిందని పేర్కొన్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి ఫీల్డింగ్ మెడల్స్ ఇవ్వకూడదని కోరాడు.

ఓపెనర్ జాక్ క్రాలీని తొలి ఓవర్లోనే స్లిప్ క్యాచ్‌తో ఔట్ చేసిన బుమ్రా.. జట్టులో ఉత్సాహం నింపాడు. బుమ్రా బుల్లెట్ బంతుల్ని, వాటిని ఆడలేక డకెట్, పోప్‌ల తడబాటు చూస్తే.. తర్వాత కూడా వికెట్ల పతనం కొనసాగుతుందనే అనిపించింది. అందుకు తగ్గట్లే అతను అవకాశాలు సృష్టించాడు కూడా. కానీ 15 పరుగుల వద్ద డకెట్ ఇచ్చిన క్యాచ్‌ను జడేజా వదిలేయడం ఇంగ్లాండ్‌కు కలిసొచ్చింది. తర్వాత డకెట్ చెలరేగి ఆడాడు. పోప్ తడబడుతూనే స్కోరు పెంచుతూ పోయాడు. క్రమంగా ఇద్దరిపై ఒత్తిడి తగ్గిపోయింది. బుమ్రా మినహా బౌలర్లు అంత ప్రభావవంతంగా కనిపించలేదు. అతడు కేవలం 48 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టగా.. ఇతర బౌలర్లు 154 పరుగులు ఇచ్చి.. ఒక్క వికెట్టూ తీయలేకపోయారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ మూడు వికెట్ల నష్టానికి 209 పరుగులతో ఉంది.

# రో-కో 2027 వన్డే ప్రపంచకప్ ఆడటం సాధ్యమేనా.. గంగూలీ రియాక్షన్ ఇదే



హైదరాబాద్ పెన్ పవర్: టీమ్‌ఇండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికారు. గతంలోనే వీరిద్దరూ టీ20 ప్రపంచకప్ నెగ్గిన సమయంలో పొట్టి ఫార్మాట్‌కూ రిటైర్మెంట్ ప్రకటించారు. ఇక వీరికి మిగిలింది వన్డేలే. 2027 వన్డే ప్రపంచకప్‌లో ఆడాలనే లక్ష్యంతోనే వీరు ఆ ఫార్మాట్‌లో కొనసాగుతున్నారన్న విషయం తెలిసిందే. అయితే.. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వచ్చే వన్డే ప్రపంచకప్ ఆడటం సాధ్యమేనా..? ఇదే అంశంపై మాజీ కెప్టెన్, మాజీ బీసీసీఐ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ స్పందించాడు. ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి మాట్లాడాడు.రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వచ్చే వన్డే ప్రపంచకప్ (2027 World Cup) ఆడటం అంత సులభం కాదని దాదా అభిప్రాయపడ్డాడు. వీరు వన్డే మెగా టోర్నీ ఆడతారని ధ్రువీకరించలేమని.. ఆటకు దూరమయ్యే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నాడు. ఇప్పటి నుంచి వచ్చే వన్డే ప్రపంచకప్ మధ్య కనీసం 27 వన్డే మ్యాచ్‌లు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలనే తమ కలను సాకారం చేసుకోవాలంటే.. ఈ మ్యాచ్‌ల్లో ఆడాల్సి ఉంటుంది."అది అంత సులభం కాదని అనుకుంటున్నాను. ఏడాదికి 15 మ్యాచ్‌లు ఆడాలి. దీని గురించి నాదగ్గరైతే ఎలాంటి సలహా లేదు. నాలాగే వారికి ఆట గురించి బాగా తెలుససుకుంటున్నాను. వారు నిర్ణయం తీసుకుంటారు. అందరిలాగే ఆట వారి నుంచి దూరం అవుతుందని మనం అర్థం చేసుకోవాలి" అని గంగూలీ రోహిత్, కోహ్లీ వన్డే భవిష్యత్‌పై స్పందించాడు.ఇక 2027 వన్డే వరల్డ్ కప్ నాటికి విరాట్ కోహ్లీ 39, రోహిత్ శర్మ 40 ఏళ్లకు చేరుకుంటారు. మరి అప్పటి వరకూ వారి ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడం కూడా కష్టమనే అభిప్రాయం ఉంది.

# నటి పిల్లల్ని ట్రోల్ చేస్తే కార్‌తో గుద్దించేస్తుందట

సోషల్ మీడియా యుగంలో ట్రోలింగ్ సర్వ సాధారణంగా మారింది. ప్రతి చిన్న అంశంపైనా చర్చలు, కామెంట్లు తీవ్రంగా మారాయి. ఇటీవల స్టార్ కిడ్స్ పై ఘోరమైన ట్రోలింగ్ సాగుతోంది. ముఖ్యంగా బాలీవుడ్ లో నటవారసుల అందచందాలు, విలాసాలు, లెగసీ వైఫల్యాలపై టార్గెట్ చేస్తూ కామెంట్లు వినిపిస్తున్నాయి.అయితే తన పిల్లలను ఎవరైనా కించపరుస్తూ కామెంట్ చేస్తే సీనియర్ నటి కాజోల్ అయితే ఏం చేస్తుందో తెలుసా? ఇదే ప్రశ్న కాజోల్ ని ప్రశ్నించింది మీడియా.. దీనికి స్పందించిన ఈ మేటి కథానాయిక.. %--%నా కార్ ఎదుటకు రావొద్దని చెబుతాను.. ఎందుకంటే మీదికి ఎక్కించి తొక్కించేస్తాను!%--% అని సరదాగా వార్నింగ్ ఇచ్చారు.కాజోల్ ప్రస్తుతం %-%మా%-% సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్నారు. ఈ హారర్ థ్రిల్లర్ లో తన కుమార్తెను కాపాడుకునే తల్లి పాత్రలో కాజోల్ అద్భుతంగా నటించారని ప్రశంసలు కురుస్తున్నాయి. నిజ జీవితంలోను తన పిల్లల జోలికి వస్తే కాజోల్ ఎలా ప్రవర్తిస్తారు? అనేది ప్రశ్న. ఒకప్పుడు అస్సలు సహించే స్థితిలో లేనని కాజోల్ తెలిపారు. %--%పిల్లలను కాపాడుకునే తల్లిగా, ఒకప్పుడు చాలా సీరియస్ గా ఉండేదానిని... ఇప్పుడు కొంత కూల్ గా ఉన్నాన%--%ని కూడా కాజోల్ అన్నారు.సోషల్ మీడియాలు, ట్రోలింగ్ జీవితాల్లో చిన్న భాగం. దానికి బదులుగా సానుకూల అంశాలపై దృష్టి పెట్టాలని తన పిల్లలకు సలహా ఇచ్చినట్టు కాజోల్ తెలిపారు. సోషల్ మీడియాల్లో అలా మాట్లాడేవారు ఒక శాతం లేదా 0.1 శాతం మాత్రమే ఉంటారు. ఆ వ్యాఖ్యల్లో నిజమెంతో ఎవరికీ తెలీదు. అలాంటి వాటిపై కాదు..మీరు మంచిపై దృష్టి పెట్టాలి! అని కాజోల్ అన్నారు.





మీనాక్షి చౌదరి చీర గ్లో ఈజ్ జస్ట్ వావ్



తమన్నా భాటియా స్పార్కిల్ మోడ్ ఆన్‌లో ఉంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com